Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 180 | హైదరాబాద్ | ఆదివారం 24 మే 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# వేద పాఠశాలకు భూమిపూజ

- యాదగిరిగుట్టలో రూ. 99.55 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ శంకుస్థాపన
- కంచికామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామి సమక్షంలో కార్యక్రమం
- అనంతరం సీఎం, మంత్రుల దైవదర్శనం
- సీఎం టూర్‌లో ప్రొటోకాల్ వైఫల్యం..
- వేరేచోట ల్యాండైన హెలికాప్టర్
- తల్లకిందులైన షెడ్యూల్.. దీంతో శంకుస్థాపన చేశాక దైవదర్శనం చేసుకున్న రేవంత్

**యాదాద్రి, మే 23 (ప్రజాతీర్పు):**
ముఖ్యమంత్రి రేవంత్ శనివారం యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 99.55 కోట్ల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులన్నింటికీ ఒకేచోట పెద్దగుట్టపై శిలాఫలకం వేశారు. అందులో ప్రధానమైనది వేద పాఠశాల. వేద పాఠశాల సముదాయ నిర్మాణానికి భూమిపూజ మహోత్సవం వైభవంగా జరిగింది. కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతిస్వామి వేద ఆశీర్వచనం అనంతరం అభివృద్ధి పనులకు సీఎం భూమి పూజ చేశారు. అభివృద్ధి పనులకు భూమిపూజ అనంతరం

- మిగతా 2వ పేజీలో





## భాష ఏదైనా.. ఠాణాలో ఫిర్యాదు సులువిక!

**'ఏఐ కాప్‌రైటర్' యాప్ ఆవిష్కరించిన సీపీ సజ్జనర్**

హైదరాబాద్: దేశ, విదేశాలకు చెందిన పౌరులు విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం హైదరాబాద్‌కు వచ్చిపోతుంటారు. అయితే ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసులను ఆశ్రయించినా, పరభాషలో భావవ్యక్తీకరణకు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యకు చెక్

- మిగతా 2వ పేజీలో



## రైతులు రాలిపోతున్నా చలనం లేదా?

**వ్యవస్థలు కుప్పకూలాయి ఇంకెన్ని చావులు కావాలి? మాజీ మంత్రి కేటీఆర్**

హైదరాబాద్, మే 23 (ప్రజాతీర్పు): రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోందని, ధాన్యం కుప్పల మీదే రైతన్నలు కుప్ప కూలుతు న్నా, రాలిపోతున్నా ప్రభుత్వానికి చలనం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. అన్నదాతల చావులను చూ సి ఆనందిస్తున్నవా

- మిగతా 2వ పేజీలో



## రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్లు

# 2.50 లక్షలు

**గోదావరి పుష్కరాలకు వెయ్యి కోట్లు**

**పాలమూరు- రంగారెడ్డికి 587 కోట్లు**

### 1న ఆసిఫాబాద్ జిల్లాలో ఇళ్ల మంజూరు కార్యక్రమం ప్రారంభం

- ప్రతి నియోజకవర్గంలో 500 ఇళ్ల చొప్పున పూర్తి చేసేందుకు నిధులు
- హైదరాబాద్‌లో అల్పాదాయ వర్గాలకు లక్ష ఇళ్లు
- రాష్ట్రంలో ఇప్పటికీ 15 వేల కుటుంబాలు గుడిసెల్లోనే..
- జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం
- క్యాబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్, మే 23: 'రాష్ట్రంలో రెండో విడతలో 2.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.. ఇందులో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 2వేల గృహా లను కేటాయించాలని నిర్ణయించింది.. రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను మంజూ రు చేసే కార్యక్రమాన్ని జూన్ 1న ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌కాగజ్‌నగర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభిస్తారు' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో లక్ష ఎల్‌ఐజీ ఇళ్ల నిర్మాణం, గోదావరి పుష్కరాలకు రూ.1,000 కోట్ల కేటాయిం పు, జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.587 కోట్ల ఆమోదం వంటి నిర్ణయాలతో పాటు తెలంగాణను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ హబ్‌గా తీర్చిదిద్దే నూతన పాలసీకి క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. శని వారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను మంత్రులు వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి ఆయన మీడియాకు వెల్లడించారు. సొంత ఇల్లు లేని పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మొదటి విడతలో మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, రెండో దశలో మరింత మందికి ప్రయోజనం చేకూరుతుందని ప్రభుత్వం భావిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వనున్నామని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్

- మిగతా 2వ పేజీలో



## కలిసి పనిచేద్దాం!

**ప్రపంచ శాంతి కోసం కృషి చేద్దాం**

- ప్రధాని మోదీ, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో నిర్ణయం
- నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు చేరుకున్న రూబియో
- ఇరుదేశాల మధ్య సన్నిహిత సంబంధాలు ఎప్పటిలాగే కొనసాగుతున్నాయన్న మోదీ
- పశ్చిమాసియా పరిణామాలను వివరించిన రూబియో

2లో



## వాహనదారులపై పిడుగు

**మూడోసారి పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు**

- పెట్రోల్‌పై లీటర్‌కు 87 పైసలు, డీజిల్‌పై 91 పైసల చొప్పున వడ్డన
- గడిచిన 9 రోజుల్లో సుమారు రూ.4.50కుపైగా ధరల పెంపు
- హైదరాబాద్‌లో ప్రస్తుతం పెట్రోల్ ధర రూ.112.81, డీజిల్ ధర రూ.100.94
- డీజిల్ అమ్మకాల చరిత్రలో తొలిసారి వంద మార్క్ చేరిక

న్యూఢిల్లీ, మే 23: వాహనదారులపై మరోసారి ఇంధన పిడుగు పడింది. కేంద్ర ప్రభుత్వ అనుమతితో ఆయిల్ కంపెనీలు శనివారం మూడోసారి పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాయి. లీటర్ పెట్రోల్‌పై 87 పైసలు, డీజిల్‌పై 91 పైసల చొప్పున ధరలు పెంచేశాయి. పశ్చిమాసియా

- మిగతా 2వ పేజీలో



## ఎండలకు 40 మంది మృత్యువాత

**ఉమ్మడి వరంగల్ జిల్లాలో 22 మంది, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 11 మంది మృతి**

రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. మధ్యాహ్నం ఇంట్లో నుంచి బయటకు అడుగుపెట్టే పరిస్థితి కనిపించడం లేదు. శనివారం రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల మేర అధికంగా నమోదయ్యాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో వడదెబ్బకు 40 మంది మృత్యువాతపడ్డారు. ఒక్క ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే శుక్రవారం రాత్రి, శనివారం వడదెబ్బతో 22 మంది, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 11 మంది మృతిచెందారు. మహబూబాబాద్‌లోని ఇరిగేషన్ కార్యాలయ ఆవరణలోని చింతచెట్టుపై ఉన్న వందలాది గబ్బిలాలు ఎండ తీవ్రతతో మృత్యువాత పడుతున్నాయి. మహబూబాబాద్ జిల్లాలో కురవి మండలం బలపాలకు చెందిన రొయ్యలపెద్దరాములు (75), బంగారుగూడెం తండా గ్రామానికి

- మిగతా 2వ పేజీలో




## అణచివేస్తున్నారు!

**సోషల్ మీడియా ఖాతాలను నిలిపివేస్తున్నారు**

**కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు ఆగ్రహం**

**ప్రస్తుతం సోషల్ మీడియా అందుబాటులో లేవని వెల్లడి**

న్యూఢిల్లీ: కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ)పై అణచివేత చర్యలు కొనసాగుతు న్నాయని పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే ఆరోపించారు. తమ సోషల్ మీడియా ఖాతాలను నిలిపివేస్తున్నారని, హ్యాకింగ్ జరుగుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని

- మిగతా 2వ పేజీలో

# భాష ఏదైనా.. ఠాణాలో ఫిర్యాదు సులువిక!

(మొదటి పేజీ తరువాయి)

పెట్టేందుకు దేశంలోనే తొలిసారి హైదరాబాద్ నగర పోలీసులు కృత్రిమమేధతో పని చేసే బహుభాష ఆధారిత 'ఏఐ కాప్‌రైటర్' యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. బాధితులు వారి భాషలో మాట్లాడితే చాలు.. వారి మాటలు వెంటనే రాతపూర్వక రూపంలోకి మారిపోతాయి. ఐదు సెకన్లలో విషయం పోలీసులకు అర్థమయ్యే భాషలోకి అనువాదం అవుతుంది. ఫిర్యాదు రికార్డు చేసిన అధికారి వివరాలు, సమయం ఆటోమేటిక్‌గా పీడీఎఫ్ రూపంలో నిక్షిప్తమవుతాయి. బంజారాహిల్స్ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శనివారం నగర అదనపు సీపీలు ఎం.శ్రీనివాసులు, తఫ్సీర్ ఇక్బాల్, ఎస్ఎంఐటీ డీసీపీ సీహెచ్ రూపేశ్‌కుమార్, ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ రమేశ్, బ్లూ క్లౌడ్ సాఫ్టెక్ సొల్యూషన్ ప్రతినిధులతో కలిసి సజ్జనర్ ఈ యాప్‌ను ఆవిష్కరించారు. పోలీసింగ్ వ్యవస్థలో అత్యాధునిక సాంకేతికతను జోడించి ఈ మల్టీ లింగ్వల్ కంప్లైట్ రికార్డర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలిపారు. బ్లూక్లౌడ్ సాఫ్టెక్ సొల్యూషన్ సంస్థ, పాగ్రో చందు సహకారంతో ఈ యాప్‌ను రూపొందించింది. హిందీ, తమిళం, బెంగాలీ, మరాఠీతో సహా 10 భాషలను గుర్తించటం దీని ప్రత్యేకత. నగరంలోని 80కు పైగా పోలీస్‌స్టేషన్లలో అందుబాటులోకి రానుంది. బాధితుడు, నిందితుడు, సాక్షులు మాట్లాడే మాటలను వేర్వేరుగా గుర్తించి రికార్డు చేయటం దీని ప్రత్యేకత.

## రైతులు రాలిపోతున్నా చలనం లేదా?

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి? కొనుగోలు కేంద్రాల కాడ మండుటెండల్లో రైతుల గుండెలు ఆగిపోతున్నా కనికరం కలగడం లేదా ఈ కర్కశ ప్రభుత్వానికి? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల మరణాలపై శనివా రం ట్విట్టర్ వేదికగా కేటీఆర్ స్పందించారు. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యవస్థలు కుప్ప కూలాయన్నారు. పంటలు కొనకుండా ఇంకెంత కాలం రైతులను యాతన పెడతారు?, ఇంకె న్ని చావులు కావాలి, ఇంకెన్ని కు టుంబాలు రోడ్డున పడాలి? అని ప్రశ్నించారు. దున్నపోతు మీద వానపడ్డట్టు ప్రవ ర్తించడం ఆ పాలన్నారు. ఇకనైనా సోయి తె చ్చుకొని కేబినెట్ భేటీలో ధాన్యం కొనుగోలుపై చిత్త శు ద్ధితో చర్చించాలని, పంట కొనుగోళ్లను పూ ర్తి చేసి రైతన్నల తిప్పలు తప్పించాలన్నారు.

## రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్లు 2.50 లక్షలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ హయాంలో ప్రారంభమై మధ్యలో నిలిచిపోయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కూడా పూర్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయించిందని చెప్పారు. వేలాది కుటుంబాలు సంవత్సరాలుగా అసంపూర్తి ఇళ్లతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. పునాదులు పూర్తు గోడలు, శ్లాబ్ దశకు రాని ఇళ్లకు రూ.3 లక్షలు, గోడలు పూర్తు శ్లాబ్ దశలో నిలిచిపోయిన ఇళ్లకు రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్టు ప్రకటించారు. ప్రతి నియోజకవర్గంలో 500 ఇళ్ల చొప్పున పూర్తి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు.

### గుడిసెలు లేని తెలంగాణ లక్ష్యం..

మొదటి విడతలో నిర్మాణం ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్లలో జూన్ 2 నాటికి దాదాపు లక్ష ఇళ్ల గృహప్రవేశాలు నిర్వహించనున్నట్టు మంత్రి పొంగులేటి తెలిపారు. ఇందుకోసం జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేయనున్నామన్నారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని కెరమెరి మండలం కొఠారి గ్రామంలో కొలాం ఆదివాసీల కోసం ప్రభుత్వం నిర్మించిన 28 ఇందిరమ్మ ఇళ్లను జూన్ 1న ప్రారంభించనున్నట్టు మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పాల్గొంటారని చెప్పారు. హైదరాబాద్ మహానగర పరిధిలోని 24 నియోజకవర్గాల్లో అల్పాదాయ వర్గాల ప్రజల కోసం లక్ష ఎల్ఐజీ ఇళ్ల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందని, నగరంలో పెరుగుతున్న అద్దెల భారం, సొంత ఇళ్ల సమస్యను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. మధ్యత రగతి, అల్పాదాయ వర్గాలకు అందుబాటు ధరల్లో గృహాలు అందించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించనున్నామని, మెట్రో, రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులతో ఈ గృహాలను నిర్మించనున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ దశల్లో నిర్వహించిన సర్వేల ప్రకారం సుమారు 15 వేల కుటుంబాలు ఇప్పటికీ గుడిసెల్లో నివసిస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించిందని, వెంటనే ఆ కుటుంబాలందరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందించాలని క్యాబినెట్ నిర్ణయించామన్నారు. గుడిసెలు లేని తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

### విద్యుత్ వ్యవస్థ బలోపేతం

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్ డీఎస్ఎస్‌లో తెలంగాణ డిస్కంలు చేరేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని, ఈ పథకం ద్వారా విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడం, లైన్ నష్టాలను తగ్గించడం, ఆధునిక సాంకేతికత వినియోగం, సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వంటి పనులు చేపట్టనున్నామని, దీని వల్ల వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందుతుందని ప్రభుత్వం భావిస్తోందన్నారు.

### జూనియర్ కాలేజీల్లో విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా..

ప్రభుత్వ పాఠశాలల తరహాలో ఇప్పుడు రాష్ట్రంలోని అన్ని జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించిందన్నారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, పాలు అందించాలని, ముఖ్యంగా పేద కుటుంబాల విద్యార్థులు చదువు మానేయకుండా ఉండేందుకు ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని తెలిపారు. పోషకాహార లోపం తగ్గి, విద్యార్థుల హాజరు శాతం పెరుగుతుందని అంచనా వేస్తోందని, రాష్ట్రంలోని జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాలను మార్క్‌ఫెడ్‌లో విలీనం చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించిందన్నారు. అలాగే తెలంగాణ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌ను హాకాలో విలీనం చేయడం ద్వారా పరిపాలనా ఖర్చులు తగ్గి, వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు.

### 'పాలమూరు సాగు, తాగునీటి సమస్యకు పరిష్కారం..

పాలమూరుసంగారెడ్డి ఎత్తిపోతల పథకం భూసేకరణ, పునరావాసం, మౌలిక వసతుల కల్పన కోసం రూ.587 కోట్ల నిధులకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని, ఈ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో సాగునీరు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించామని చెప్పారు. 2030 నాటికి తెలంగాణను ప్రపంచంలోని టాప్– లైఫ్ సైన్సెస్ హబ్‌లో ఒకటిగా తీర్చిదిద్దే లక్ష్యంతో నెక్స్ట్ జనరేషన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026 క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ఈ పాలసీ ద్వారా వచ్చే ఐదేళ్లలో 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, 5 లక్షల ఉద్యోగాలను ఆకర్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఫార్మా, బయోటెక్, మెడికల్ ఇన్నోవేషన్, డిజిటల్ హెల్త్ రంగాల్లో తెలంగాణను గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చాలని సంకల్పించిందని, ఇప్పటివరకు తయారీ రంగంపైనే ఎక్కువ దృష్టి ఉండగా, ఇకపై ఇన్నోవేషన్, పరిశోధన, అధునాతన సాంకేతికతలపై ఎక్కువ ఫోకస్ పెడతామని స్పష్టం చేశారు. ఆర్ అండ్ డీ యూనిట్లను పరిశ్రమలుగా గుర్తించేలా కొత్త విధానంలో మార్పులు తీసుకొస్తోందని, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్లను తెలంగాణకు ఆకర్షించేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వనున్నట్టు వెల్లడించారు.

# వేద పాఠశాలకు భూమిపూజ

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డి కొండపైకి కాన్వాయ్‌లో చేరుకున్నారు. ప్రధానాలయం తూర్పు రాజగోపురం నుంచి, త్రితల గోపురం గుండా ఆలయంలోకి ప్రవేశించారు. ఆలయ అర్చక బృందం, వేదపండితులు పూర్ణకుంభంతో సీఎంకు స్వాగతం పలకగా మొహోదట ఆంజనేయస్వామిని దర్శించుకొని ఆ తర్వాత ప్రధానాలయంలోని స్వయంభూలను, ఉత్సవ మూర్తులను దర్శించుకుని రేవంత్ పూజలు నిర్వహించారు. వేదపండితులు ప్రధానాలయం ముఖమండపంలో సీఎంకు వేదాశీర్వచనం చేశారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్, ఆలయ ఈవో భవాని శంకర్ స్వామివారి జ్ఞాపికను సీఎంకు అందజేశారు. వంశపారంపర్య ధర్మకర్త నరసింహమూర్తి లడ్డూ ప్రసాదం అందజేశారు. అనంతరం సీఎం పశ్చిమ రాజగోపురం గుండా ఆలయం నుంచి బయటకు వచ్చారు.

### గోశాల స్థలంలో బదులు పెద్దగుట్టపై దిగిన సీఎం హెలికాప్టర్

సీఎం రేవంత్‌రెడ్డి యాదగిరిగుట్ట పర్యటనలో ప్రొటోకాల్ వైఫల్యం చోటుచేసుకుంది. సీఎం, మంత్రులు ఉన్న హెలికాప్టర్ ప్రొటోకాల్ ప్రకారం నిర్దేశిత యాదగిరిగుట్ట గోశాల స్థలంలో ల్యాండ్ కావాల్సి ఉండగా దానికి బదులు పెద్దగుట్టపై దిగింది. అక్కడ స్వాగతం పలికేందుకు ఎమ్మెల్యేలు, ఎంపీలు, భద్రతా అధికారులు ఎవరూ లేకపోవడంతో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు 10 నిమిషాలపాటు హెలికాప్టర్‌లోనే వేచి చూశారు. అనంతరం హెలికాప్టర్ దిగిన సీఎం.. కాన్వాయ్ లేకుండా అక్కడున్న సాధారణ పోలీసులతోనే కాలినడకన సుమారు 300 మీటర్లు నడుచుకుంటూ శంకుస్థాపన ప్రదేశానికి చేరుకున్నారు. మరోవైపు హెలికాప్టర్ మరోచోట దిగడంతో సీఎం షెడ్యూల్ మారిపోయింది. వాస్తవ షెడ్యూల్ ప్రకారం కొండ కింద హెలికాప్టర్ ల్యాండ్ కాగానే కాన్వాయ్‌తో సీఎం రేవంత్ కొండపైకి చేరుకోవాలి. అక్కడ దైవదర్శనం అనంతరం పెద్దగుట్ట (టెంపుల్ సిటీ)లో వేద పాఠశాలకు భూమిపూజ, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయాలి. అనంతరం ప్రెసిడెన్షియల్ సూట్‌లో అల్పాహారం చేసి హెలికాప్టర్‌లో తిరిగి హైదరాబాద్ వెళ్లాలి. కానీ హెలికాప్టర్ పెద్దగుట్టపై ల్యాండ్ కావడంతో సీఎం ముందుగా శంకుస్థాపన నిర్వహించి ఆ తర్వాత స్వామివారిని దర్శించుకున్నారు. ఆపై అల్పాహారం చేయకుండానే హైదరాబాద్ తిరిగి వెళ్లిపోయారు. గత సీఎం కేసీఆర్ యాదగిరిగుట్ట పర్యటనల సందర్భంగా హెలికాప్టర్‌లో పలుమార్లు పెద్దగుట్టపై ఏర్పాటు చేసిన ఈ హెలిపాడ్ వద్దే దిగారు. ఆ హెలికాప్టర్ నడిపిన పైలట్.. ఇప్పుడు హెలికాప్టర్‌ను నడిపిన పైలట్ ఒకరే కావొచ్చని.. అందుకే యాదగిరిగుట్టలో ల్యాండింగ్ అనగానే పెద్దగుట్ట వద్ద హెలిపాడ్‌ను సూచిస్తూ ఏర్పాటు చేసే విండ్ ఫ్లాగ్ లేనప్పటికీ నేరుగా దించాడని ప్రచారం జరుగుతోంది. కాగా, ఈ ఉదంతంపై యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రభుత్వానికి నివేదిక సమరి?పంచారు. అలాగే ఆర్ అండ్ బీ ఈఈకి షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు తెలుస్తోంది.

### ఆలయంలో చేపట్టే అభివృద్ధి పనులు ఇవీ..

రూ. 43.80 కోట్ల అంచనా వ్యయంతో పెద్దగుట్ట (టెంపుల్ సిటీ)లో 15 ఎకరాల విస్తీర్ణంలో వేద పాఠశాల నిర్మాణం. అక్కడే యాగశాలలతోపాటు ఒక గోశాల ఏర్పాటు.

యాదగిరికొండపై రూ. 43.12 కోట్లతో దారి?మటరీ, దీక్షాపరుల సదనం నిర్మాణం.

కొండపై గతంలో బాలాలయం ఉన్న చోట స్వామివారి నిత్య కల్యాణాల నిర్వహణ కోసం రూ. 9.87 కోట్లతో కల్యాణ మండపం.

భక్తుల కోసం వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గానికి రూ.1.41 కోట్లతో రక్షణ పైకప్పు నిర్మాణం.

రథశాల వైపు ఉన్న మాడవీధులకు అనుసంధానంగా రూ. 1.35 కోట్ల అంచనా వ్యయంతో కొత్త మెట్ల నిర్మాణం.

# వాహనదారులపై పిడుగు

(మొదటి పేజీ తరువాయి)

సంక్షోభం, ఉద్రిక్తతలు, హోర్ముజ్ జల సంధి మూసివేత ప్రభావంతో అంతర్జాతీయంగా ఇంధన సంక్షోభం నెలకొంది. భారత్ తన ముడిచమురు అవసరాల కోసం దాదా పు 90 శాతం ఇతర దేశాల పైనే ఆధారపడుతున్నది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లో వచ్చే మార్పులు దేశీయ ఇంధన ధరలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు ఒక బ్యారెల్‌కు 110 డాలర్లకు పైగా పలుకుతున్నది. దీంతో ఆయిల్ కంపెనీలు వాహనదారులపై భారం మోపకుండా నష్టాలు భరించి ఇంధనం సమకూర్చాయి. దీంతో ఆయా కంపెనీలకు ఆర్థిక భారం తగ్గించేందుకు కేంద్రం ధరల పెంపునకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీనిలో భాగంగానే కంపెనీలు ఈనెల 15న మొదటిసారి పెట్రోల్, డీజిల్‌పై లీటర్‌కు రూ.3 చొప్పున ధర పెంచాయి. తర్వాత నాలుగు రోజులకు అంటే.. 19న రెండోసారి ధరలు పెంచాయి. దీంతో లీటర్ పెట్రోల్‌పై 87 పైసలు, డీజిల్ 91 పైసల చొప్పున ధరలు పెరిగాయి. తాజాగా మూడోసారి కూడా లీటర్ పెట్రోల్‌పై 87 పైసలు, డీజిల్ 91 పైసల చొప్పున పెరిగాయి. గడిచిన 9 రోజుల్లో మొత్తంగా వాహనదారులపై లీటర్ పెట్రోల్‌పై రూ.4.74, లీటర్ డీజిల్‌పై రూ. 4.82 చొప్పున భారం పడింది. మొత్తంగా ఈ ఒక్క నెలలోనే వాహనదారులపై లీటర్‌కు సుమారు రూ.4.50 పైగా భారం పడింది. పెరిగిన ఇంధన ధరల కారణంగా ప్రస్తుతం హైదరాబాద్‌లో పెట్రోల్ ధర లీటర్ రూ. 112.81, డీజిల్ ధర లీటర్ రూ.వంద మార్క్ దాటి రూ.100.94కు చేరుకున్నది. భారత ఇంధన విక్రయాల చరిత్రలో తొలిసారిగా డీజిల్ వంద మార్క్‌ను దాటడం గమనార్హం

### హైదరాబాద్‌లో స్థిరంగా సీఎన్జీ ధరలు

పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు సీఎన్జీ ధరలు కూడా భారీగా పెరుగుతున్నాయి. ఈ నెల 15న మొదటిసారి కిలో సీఎన్జీ ధర రూ.2 పెరిగింది. 19న కిలోకు మరో రూపాయి పెరిగింది. తాజాగా మూడోసారి మరో రూపాయి పెరిగింది. న్యూఢిల్లీలో కిలో సీఎన్జీ ధర మొదటిసారి రూ.80 మార్కు దాటి రూ.81.09కి చేరింది. అయితే.. హైదరాబాద్‌లో మాత్రం సీఎన్జీ ధరలు స్థిరంగా ఉన్నాయి. ఈ నెల ఆరంభంలో కిలోకు రూ.97 పలికిన ధర, ఇప్పటికీ స్థిరంగానే ఉంది.

### కేంద్రం సుంకాల తగ్గింపు, రాష్ట్రాలు మాత్రం ససేమిరా

చమురు సంస్థల భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఓ కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీని లీటరుకు రూ.10 చొప్పున తగ్గించింది. అంతర్జాతీయంగా ధరలు పెరుగుతున్న సమయం లో సంస్థల నష్టాలను తగ్గించేందుకు ద్వారా సుంకాల ద్వారా వచ్చే ఆదాయాన్ని వదులుకుంది. కానీ, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం వ్యా ట్ లేదా సేల్స్ టాక్స్ తగ్గించుకునేందుకు సుముఖంగా లేవు. చమురు విక్రయాల ద్వా రా యేటా రాష్ట్రాలకు లక్షల కోట్ల ఆదాయం వస్తుంది. అందుకే సుంకాలు తగ్గించుకునేందుకు రాష్ట్రాలు ముందుకు రావడం లేదు.

### ఇంధన కొరతలేదు: ఐవోసీ

దేశంలో పెట్రోల్, డీజిల్ (ఇంధన) కొరత లేదని ప్రభుత్వ చమురు రంగ సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐవోసీ) శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. కొన్ని రిటైల్ అవుట్‌లెట్లలో ఇంధన కొరతకు స్థానిక అంశాలు, పంటకాలం, ఆందోళనలే కారణమని తెలిపింది. ప్రాంతీయంగా డిమాండ్ సరఫరా వ్యత్యాసం వల్లే సమస్య తలెత్తుతోందని, అది కూడా తాత్కాలికమేనని స్పష్టం చేసింది. అయినా తమ సర ఫరాలో ఎలాంటి ఆటంకాలు లేవని స్పష్టం చేసింది. ఇంధన డిమాండ్‌కు ఎన్నో కారణాలున్నాయని తెలిపింది. మే1 మధ్య పెట్రోల్ అమ్మకాలు 14 శాతం, డీజిల్ అమ్మకాలు 18 శాతం పెరిగాయని తెలిపింది. 42వేల రిటైల్ అవుట్‌లెట్లలో కొన్ని ప్రాంతాల్లోనే రద్దీ కనిపిస్తుందని తెలిపింది. మిగతా అన్ని అవుట్‌లెట్లలో ఇంధన నిల్వ లు సరిపడా ఉన్నాయని తెలిపింది. ప్రజల్లో నెలకొన్న ఆందోళనల నేపథ్యంలో ఇతర ఆయిల్ మార్కెటింగ్ సంస్థల సహకారంతో దేశవ్యాప్తంగా ఇంధన నిల్వలను మరింతగా అందుబాటులో ఉంచామని ఇండియన్ ఆయిల్ ప్రకటించింది. పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని స్పష్టం చేసింది. దేశంలో ఇంధన లభ్యత పుష్కలంగా ఉన్నందున ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఐవోసీ స్పష్టం చేసింది.

# ఎండలకు 40 మంది మృత్యువాత

(మొదటి పేజీ తరువాయి)

చెందిన గొర్రెల కాపరి మూడు జాన్సు(38), సీరోలు మండలం బీల్యానాయక్ తండాకు చెందిన బానోత్ కమ్లి(65), డోర్నకల్ యాదవనగర్‌కు చెందిన ఎలక్ట్రీషియన్ జానీమియా(43), గూడూరు మండల కేంద్రానికి చెందిన పెసరి వీరమల్లు (70) చనిపోయారు. హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రానికి చెందిన బండ చిన్నమల్లయ్య(90), కక్కిరాలపల్లికి చెందిన అలువాల నీలమ్మ(80), ఇదే గ్రామానికి చెందిన తాళ్లపెల్లి శాంతమ్మ(90), ఎల్కతుర్తి మండలం పెంచికలపేటకు చెందిన దుగ్యాని కొమురయ్య(101), కమలాపూర్ మండలం వంగపల్లికి చెందిన పొడేటి లచ్చమ్మ (82), పరకాల శ్రీనివాసకాలనీకి చెందిన టైలర్ వెల్దండి వెంకటేశ్వర్లు(48) చనిపోయారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన రోజువారీ కూలీ పెద్దమ్మ కుమారస్వామి (60), వరంగల్ 41వ డివిజన్ విశ్వనాథ కాలనీకి చెందిన నాయీబ్రహ్మణుడు సింగారపు కుమారస్వామి (45), రంగశాయిపేట కాపువాడకు చెందిన శెంకేశి భాగ్యలక్ష్మి(60), పర్వతగిరి మండలం కల్లెడకు చెందిన దొడ్డ సత్యనారాయణ, రాయపర్తి మండలం సన్నూరు గ్రామానికి చెందిన చిన్నపాక యాకయ్య(50) మృతిచెందారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామానికి చెందిన దుర్గం అంకయ్య(65), కాటారం రేగులగూడెం జీపీ పరిధిలో భూయాన్ వినోద్(35), కాళేశ్వరంలో సరస్వతీనది అంత్య పుష్కరాలకు వచ్చిన గుర్తు తెలియని భక్తుడు(50) శనివారం వడదెబ్బతో మృతిచెందినట్లు అధికారులు తెలిపారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని ఇప్పగూడేనికి చెందిన హమాలీ కార్మికుడు గొడిశాల పరశు రాములు(55), జనగామ అంబేడ్కర్ నగర్‌కు చెందిన యాచకురాలు జ్యోతి(58), ములుగు జిల్లా మంగపేట మండలంలోని రామచంద్రునిపేటకు చెందిన రైతు ఊటుకూరి సోమిరెడ్డి(78) వడదెబ్బతో మృతిచెందారు. పెద్దపల్లిలోని ముత్యాల పోచమ్మవాడకు చెందిన దినసరి కూలీ ఫయాజ్(52), సుల్తానాబాద్ పట్టణం సుభాష్‌నగర్‌కు చెందిన న్యాతరి మొండయ్య(76), ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన గీట్ల మధుసూదన్‌రెడ్డి(53), రామగిరి మండలం ఆదివారంపేట గ్రామానికి చెందిన బుడిగె కమల(65), యైటింక్లయిన్‌కాలనీ వెంకట్రావుపల్లి కేకేనగర్‌కు చెందిన కనుకుట్ల ఐలమ్మ(73), గోదావరిఖని పరుశరాంనగర్‌కు చెందిన ఎం.శంకర్(45), గోదావరిఖనిలోని మధుప్రియ హోటల్‌లో పనిచేస్తున్న వెల్దండి మహేశ్(52), ఎన్టీఆర్ నగర్‌కు చెందిన మున్సిపల్ కాంట్రాక్టు కార్మికురాలు గజనవేని మల్లమ్మ(56), రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌కు చెందిన మంచాల నరసయ్య(75), మిట్టపల్లి శంకర్(48), కరీంనగర్ జిల్లా కొత్తపల్లికి చెందిన ఆటో డ్రైవర్ దామెరశెట్టి మల్లేశం (52) వడదెబ్బతో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రానికి చెందిన బిలాల్ ఫారీక్(40), మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రెడ్డికాలనీకి చెందిన రామగిరి పుల్లమ్మ(78), నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో గోపాల్‌నగర్‌కు చెందిన సట్వే శంకర్(50), గణేశ్‌నగర్‌కు చెందిన ఎనుపోతుల బాబు(65) వడదెబ్బతో చనిపోయారు. నల్లగొండ జిల్లా తిరుమలగిరి (సాగర్) ఎర్రచెరువుతండాకు చెందిన రైతు ఆంగోతు యుగేందర్(32), యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం మందోళ్లగూడెంకు చెందిన కార్పెంటర్ దేవరకొండ శంకరయ్యచారి(65), మోత్కూరు మండలం పొడిచేడు గ్రామానికి చెందిన వరికుప్పల శంకరయ్య(65), ఆత్మకూర్(ఎస్) మండలం నెమ్మికల్‌కు చెందిన చెన్న హరికిషన్ (50) వడదెబ్బ తగిలి మృతిచెందాడు.

# అణచివేస్తున్నారు!

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. తమ పార్టీకి ప్రస్తుతం తమ సోషల్ మీడియా ఖాతాలేవీ అందుబాటులో లేవని పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం 'ఎక్స్'లో పోస్టుచేశారు. తన వ్యక్తిగత ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను కూడా హ్యాక్ చేశారని విమర్శించారు. రెండు రోజుల క్రితం సీజేపీ 'ఎక్స్'ఖాతాను ప్రభుత్వం నిలిపివేసిన సంగతి తెలిసిందే. దాంతో ఆ పార్టీ కొత్త ఖాతాను సృష్టించుకుంది. నీట్(యూజీ)--2026 పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలంటూ సీజేపీ శుక్రవారం ఆన్‌లైన్‌లో ఉద్యమం ప్రారంభించింది. ఈ నేపథ్యంలో తనకు బెదిరింపులు వస్తున్నాయని, ప్రాణహాని ఉందని అభిజిత్ దిప్కే చెప్పారు. తమ పార్టీని పూర్తిగా అణచివేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. పార్టీ ఇన్‌స్టాగ్రామ్ పేజీని, తన వ్యక్తిగత ఇన్‌స్టాగ్రామ్ పేజీని హ్యాక్ చేశారని తెలిపారు. ట్విట్టర్ ఖాతాను నిలిపివేశారని, బ్యాకప్ ఖాతాను కూడా తొలగించారని వెల్లడించారు. ప్రస్తుతం సోషల్ మీడియా వేదికలేవీ తమకు అందుబాటులో లేవన్నారు. ఇకపై వచ్చే పోస్టులను కాక్రోచ్ జనతా పార్టీ నుంచి వచ్చిన అధికారిక ప్రకటనగా పరిగణించకూడదని కోరారు. సీజేపీ వెబ్‌సైట్ అయిన 'కాక్రోచ్‌జనతాపార్టీ.ఓఆర్‌జీ'ని కూడా ప్రభుత్వ వర్గాలు కక్షపూరితంగా తొలగించినట్లు అభిజిత్ దీప్కే తెలిపారు. అది ఇప్పుడు అందుబాటులో లేదన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకే తమ పార్టీపై యుద్ధం ప్రకటించారని అభిజిత్ దీప్కే మండిపడ్డారు. "ప్రభుత్వం మా ప్రతిష్ఠాత్మక వెబ్‌సైట్‌ను తొలగించింది. మా వెబ్‌సైట్‌లో కోటి మంది సభ్యులుగా చేరారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆరు లక్షల మంది సభ్యులు పిటిషన్‌పై సంతకం చేశారు"అని వివరించారు. ఎంతగా అణచివేస్తున్నా తమ ఉద్యమం నానాటికీ విస్తరిస్తూనే ఉందని తేల్చిచెప్పారు. ఇండియాలో కాక్రోచ్ జనతా పార్టీ 'ఎక్స్'ఖాతాను నిలిపివేయడాన్ని డిజిటల్ హక్కుల సంఘం 'ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఫౌండేషన్'తప్పుపట్టింది. ఈ చర్యను ప్రభుత్వ అధికార దురి?వినియోగంగా అభివర్ణించింది.

# కలిసి పనిచేద్దాం!

న్యూఢిల్లీ: ప్రపంచ సౌభాగ్యం, శాంతి కోసం ఇకపైనా కలిసికట్టుగా పని చేయాలని భారత్, అమెరికా నిర్ణయించుకున్నాయి. ఇరుదేశాల మధ్య సన్నిహిత సంబంధాలు ఎప్పటిలాగే కొనసాగుతున్నాయని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. భారత పర్యటనకు వచ్చిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో శనివారం ఢిల్లీలో మోదీతో సమావేశమయ్యారు. పశ్చిమాసియా పరిణామాలను మోదీకి వివరించారు.

రక్షణ, వ్యూహాత్మక సాంకేతికతలు, వ్యాపారం, వాణిజ్యం, ఇంధన భద్రత వంటి కీలక రంగాల్లో భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక సహకారంపై వారిద్దరూ చర్చించుకున్నారు. రూబియో శనివారం ఢిల్లీకి చేరుకున్న కొద్దిసేపటికే మోదీతో భేటీ అయ్యారు. నాలుగు రోజులపాటు భారత్‌లో పర్యటించబోతున్నారు. గత ఏడాది కాలం నుంచి ఒత్తిళ్లు ఎదుర్కొంటున్న ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలను పునఃసమీక్షించే ప్రయత్నంగా రూబియో పర్యటనను నిపుణులు పరిగణిస్తున్నారు. రూబియోను కలవడం ఆనందంగా ఉందంటూ మోదీ సోషల్ మీడియాలో పోస్టుచేశారు. భారత్–అమెరికా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో నిరంతర పురోగతి, ప్రాంతీయ, ప్రపంచ శాంతి భద్రతకు సంబంధించిన అంశాలపై తాము చర్చించామని వెల్లడించారు. రెండు దేశాలు నిరంతరం సన్నిహితంగా కలిసి పనిచేస్తూనే ఉంటాయన్నారు. వాణిజ్య, రక్షణ సహకారాన్ని మరింతగా పెంపొందించుకోవడానికి, కీలకమైన, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై సహకారాన్ని వేగవంతం చేయడానికి మోదీ, రూబియో అంగీకరించారని అమెరికా విదేశాంగ శాఖ తెలియజేసింది.

### భారత్ అత్యంత ముఖ్యమైన భాగస్వామి

భారత్, అమెరికాలు అనేక రంగాల్లో ద్వైపాక్షిక సహకారంలో సాధించిన పురోగతి గురించి రూబియో ప్రధాని మోదీకి వివరించారని భారత ప్రభుత్వవర్గాలు తెలిపాయి. పశ్చిమాసియాలో శాంతి ప్రయత్నాలకు భారత్ నిరంతరం మద్దతు ఇస్తుందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారని పేర్కొన్నాయి. చర్చలు, దౌత్య మార్గాల ద్వారా సంఘర్షణలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని మరోసారి పిలుపునిచ్చారని స్పష్టంచేశాయి. మోదీ, రూబియో మధ్య ఫలవంతమైన సమావేశం జరిగిందని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు. భారత్ తమకు అత్యంత ము ఖ్యమైన భాగస్వామి అని రూబియో తేల్చిచెప్పారు. మోదీతో భేటీ అనంతరం అమెరికా ఎంబసీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సంబంధాలను మరింత పటిష్టం చేసుకునేందుకు రాబోయే రో జుల్లో ఇరుపక్షాలు కొన్ని కీలక ప్రకటనలు చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాయని తెలిపారు. ఇండో--పసిఫిక్ విషయంలో వాషింగ్టన్ విధానానికి భారతదేశం 'ఒక మూలస్తంభం'అని అభివరి?ణంచారు.

### మోదీకి అమెరికా ఆహ్వానం

త్వరలో అమెరికా పర్యటించాలని, వైట్‌హౌస్‌ను సందర్శించాలని కోరుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తరపున మార్కో రూబియో ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించారు. ఈ విషయం అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలియజేశారు. మోదీతో భేటీ సందర్భంగా ఈ ఆహ్వానం అందించారని చెప్పారు. డొనాల్డ్ ట్రంప్‌కు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయాలని రూబియోను మోదీ కోరారని ప్రధానమంత్రి కార్యాలయం(పీఎంఓ) ఒక ప్రకటనలో పేర్కొంది. ట్రంప్‌తో సంభాషణ కోసం ఎదురుచూస్తున్నానని చెప్పారని వెల్లడించింది. నాలుగు రోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన మార్కో రూబియో తొలుత కోల్‌కతాలో అడుగుపెట్టారు. సెర్గియో గోర్ ఆయనకు స్వాగతం పలికారు. అమెరికా విదేశాంగ మంత్రి ఒకరు కోల్‌కతాలో పర్యటించడం 14 ఏళ్ల తర్వాత ఇదే మొదటిసారి. చివరిసారిగా 2012 మే నెలలో అప్పటి అమెరికా విదేశాంగ మంత్రి హిల్లరీ క్లింటన్ ఇక్కడ పర్యటించారు.



## ప్లాస్టిక్ ను నిషేధించి పర్యావరణాన్ని కాపాడుదాం

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 23.**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో బాగంగా శుక్రవారం జాతీయ హరితదళం మరియు తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు 99 రోజుల పర్యావరణ అవగాహన కార్యక్రమాల్లో బాగంగా పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధరూర్ కాలనీ లో కొనసాగుతున్న వేసవి శిబిరం లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా విద్యార్థులకు పర్యావరణ విద్యపై అవగాహన చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. అనంతరం జిల్లా హరితదళం కోఆర్డినేటర్ మచ్చ రాజశేఖర్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్ రెడ్డి గారలు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడం ప్రతి పౌరుని బాధ్యత అని మొక్కలు నాటడం, ప్లాస్టిక్ నిషేధం, నీరు-విద్యుత్ పొదుపు చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చన్నారు. అలాగే ఒక్కో విద్యార్థి తమ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను విద్యార్థులకే అప్పగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ పక్షాన ప్రశంసా పత్రాలు, బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు ఆనందరావు, ఉపాధ్యాయులు శ్రీదేవి,ప్రభాకర్, సమ్మర్ క్యాంప్ వాలంటీర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**పొనకంటిఉపేందర్ రావు ప్రజా తీర్పు టేకులపల్లి మే 23**

టేకులపల్లి మండలం లచ్చగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఇల్లందుఎమ్మెల్యే స్థానిక సర్పంచ్ ఎదల్ల వెంకటేశ్వర్లు కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇళ్ళను రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారుప్రజలు వారి సమస్యలను నేరుగా ఎమ్మెల్యేకు లిఖిత పూర్వకంగా అందచేయటంతో వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కోరంకనకయ్యశ్రీఇందిరమ్మప్రభుత్వంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, రేషన్ కార్డు, ఉచిత బస్సు, ఉచిత కరెంటు, సన్న బియ్యం పంపిణీ, గ్యాస్ సబ్సిడీ, ఆరోగ్యశ్రీ పది లక్షలకు పెంపు వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. జూన్ 2 వ తారీఖు నుండి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వబోతుందని, అర్హులైన ప్రతీ పేదవానికి ఇందిరమ్మ ఇళ్ళు విడతల వారీగా అందిస్తామని, నిజమైన పేదవాళ్ళని అర్హులుగా గుర్తించాలని, పైరవీలకు తావు లేకుండా ఎంపిక ప్రక్రియ జరగాలని అధికారులకు, ఇందిరమ్మ కమిటీ సభ్యులను అదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లక్కినేని శ్యామ్ ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ మార్కెట్ చైర్మన్ రాంబాబు ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్ స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు .

## జేఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బందెల రాజశేఖర్

**పెద్దపల్లి ప్రతినిధి, మే 23,(ప్రజాతీర్పు):**



ఇటీవల హనుమకొండలో జరిగిన జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జేఎస్ఎస్) రాష్ట్ర ప్రథమ సదస్సులో జేఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన బందెల రాజశేఖర్ శనివారం ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావును మర్యాదపూర్వకంగా కలిశారు. తమ స్వగ్రామమైన శివపల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం సంఘం మరింత బలోపేతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, జేఎస్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## నూతన కార్యవర్గం ఎన్నిక

**హుస్నాబాద్ మే 23 ప్రజాతీర్పు**

సిద్దిపేట జిల్లా ప్రైవేటు వ్యాయామ విద్య ఉపాధ్యాయ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కాగా హుస్నాబాద్ డివిజన్ ప్రైవేటు వ్యాయామ విద్య అసోసియేషన్ కార్యవర్గ సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన అనంతరం ఈ నూతన కార్య వర్గాన్ని ఎన్నుకోవడం గమనార్హం. హుస్నాబాద్ డివిజన్ ప్రైవేట్ వ్యాయామ విద్య అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస యాదవ్, ఉపాధ్యక్షులు అరవింద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, కోశాధికారి సంపత్, జాయింట్ సెక్రటరీలు లక్ష్మీనారాయణ, రాజేష్, కార్యవర్గ సభ్యులుగా వంశీకృష్ణ, మహేష్,వంశీ, అజయ్ లను ఎన్నుకున్నట్లు అధ్యక్షులు తెలిపారు. అయితే నూతనంగా ఎన్నికైన ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి యూనియన్ కు మంచి పేరు తీసుకురావాలన్నారు.

# పాఠశాలలు ప్రారంభం కాకముందే బుక్స్ దందా

### ప్రైవేట్ పాఠశాలలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 23**




జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు, కొత్త సంవత్సరం ప్రారంభం కాకముందే తల్లిదండ్రులకు ఫోన్ కాల్ చేసి బుక్స్, యూనిఫామ్ లు కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జూన్ లో పాఠశాల ప్రారంభం కానున్నప్పటికీ. ఇప్పటికే అడ్మిషన్లు,బుక్స్ రోజుల పేరుతో భారీగా డబ్బులు వసూలు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా కొన్ని పాఠశాలలు ఏప్రిల్ నెలలోనే తదుపరి బోధనలు ప్రారంభించడంపై కూడా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వేసవి సెలవులు కొనసాగుతున్నప్పటికీ, ఉపాధ్యాయులతో కాన్వసింగ్ నిర్వహిస్తూ అడ్మిషన్ల కోసం పోటీ పడుతున్న పరిస్థితి కనిపిస్తుందని. సమాచారం జిల్లాల్లో ఒక్కో ప్రైవేట్ గా పాఠశాలలో ఒక్క విధంగా ఫీజులు వసూలు చేస్తున్నారని. జిల్లా విద్యాధికారుల నియంత్రణ లేకపోవడంతో తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని పలువురు పేర్కొంటున్నారు. ముఖ్యంగా పుస్తకాలు,యూనిఫాంలు, ట్రాన్స్పోర్ట్, యాక్టివిటీ,ఫీజుల పేరుతో అధిక మొత్తలు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అలాగే" ప్లే" "స్కూల్ "పేరుతో అనుమతులు లేకుండా కొన్ని ఉన్నప్పటికీ అరకొర వసతులతో కొన్ని విద్యాసంస్థలు నిర్వహిస్తున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. అవసరమైన మౌలిక వసతులు లేకుండానే పాఠశాలలుకొనసాగుతున్నప్పటికీ, సంబంధిత విద్యాధికారులు చోద్యం చూస్తున్నారనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ప్రైవేట్ పాఠశాలల ఫీజులు నియంత్రణ, పుస్తకాల విక్రయాల్లో పారదర్శకత, నిబంధన అమలుపై జిల్లా విద్యాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## కాంగ్రెస్ వైఫల్యంతోనే రైతుల ఆత్మహత్యలు

**: ఎమ్మెల్సీ మల్క కొమరయ్య**

**పెద్దపల్లి ప్రతినిధి, మే 23,( ప్రజాతీర్పు)**



రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతే కారణమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయం నుంచి మీడియా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు 20 రోజులుగా కల్లాల్లో ధాన్యం నిల్వ ఉంచుకుని తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు, స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం వద్ద సరైన ప్రణాళిక లేకపోవడంతో ధాన్యం కొనుగోళు ఆలస్యమయ్యాయని పేర్కొన్నారు. రబీ సీజన్‌లో ఇప్పటికే 80 శాతం ధాన్యం కొనుగోలు చేశామంటూ ప్రభుత్వం చెబుతున్న లెక్కలు వాస్తవాలకు దూరమన్నారు. నిజంగా కొనుగోళ్లు జరిగి ఉంటే రాష్ట్రవ్యాప్తంగా వేల టన్నుల ధాన్యం ఇంకా కల్లాల్లో ఎందుకు పేరుకుపోయిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తేమ శాతం పేరుతో తరుగు విధించడం, గన్నీ సంచుల కొరత, లారీల సమస్య, కనీస మద్దతు ధర అమలులో లోపాలు రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నాయని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాలు సకాలంలో ప్రారంభించకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసి రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట పండించిన రైతులు ధాన్యం అమ్ముకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితి దారుణమన్నారు. రైతుల మరణాలకు ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన ప్రతి గింజను షరతులు లేకుండా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచి వెంటనే ధాన్యం సేకరణ పూర్తి చేయాలని సూచించారు. లేదంటే సోమవారం నుంచి "రైతు గోస - బీజేపీ భరోసా" పేరుతో రైతుల వద్దకు వెళ్లి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## న్యాయమైన కోరికలు తీరే వరకు సమ్మె ఆపే ప్రసక్తే లేదు

**శేరిలింగంపల్లి, మే 23 (ప్రజా తీర్పు)**




కొండాపూర్ సెంట్రింగ్ యూనియన్ తరుపున చైర్మన్ విశ్వనాధ్ యాదవ్, ప్రెసిడెంట్ రాము యాదవ్, జనరల్ సెక్రటరీ సామ ఎల్లారెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సమ్మె లో పాల్గొన్నారు. సెంట్రింగ్ రేట్ యాభై ఒకటి రూపాయలు పెరగాలి అని, కార్మికులకు ఈఎస్ఐ కార్డు ఇవ్వాలని, మరియు ప్రతి సైట్ లో సెంట్రింగ్ మెటీరియల్ దొంగతనలను అరికట్టాలని పదహారు తేది నుండి సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అందరూ సమ్మె లో పాల్గొన్నారు. ఎనిమిదవ రోజు సమ్మెలో భాగంగా శనివారం రోజు కొండాపూర్ యూనియన్ నుండి ధర్నా చౌక్ వరకు సుమారు రెండు వందల మంది కాంట్రాక్టర్స్ టూ వీలర్ ర్యాలీ నిర్వహించి ఈ ధర్నాలో పాల్గొనడం జరిగినది సమ్మె ఇంకో వారం రోజులు కొనసాగించాలని శనివారం తీర్మానించడం జరిగినది



## షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిన ఇంటిని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పం మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 23**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీ 4వ వార్డులో ప్రమాదవశాత్తు ఫ్రిడ్జ్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిన లత, నివాసాన్ని పరిశీలించి పరిస్థితులపై ఆరా తీసిన బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఈ సందర్భంగా చిన్నయ్య మాట్లాడుతూ ప్రమాదం జరగడం దురదృష్టకరమని, ప్రమాదం జరిగిన వెంటనే వారికి సహాయసహకారాలు అందించి ప్రమాద తీవ్రతను తగ్గించిన స్థానిక యువతను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే బాధితులకు జరిగిన నష్టానికి ప్రభుత్వం వెంటనే పరిహారం అందించి ఆదుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో 4వ, 19వ వార్డుల కౌన్సిలర్లు కమల, సిమ్రాన్-ఖలీం, బెల్లంపల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ సుదర్శన్, బిఆర్ఎస్ నాయకులు రాకేష్, ఖలీల్, రెవెన్యూ ఆర్ ఐ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఉష్ణోగ్రతల వలన వడదెబ్బకు గురికాకుండా ఓ ఆర్ ఎస్ అందించిన మాస్ మీడియా అధికారి

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 23**




మంచిర్యాల జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నందున అధిక ఉష్ణోగ్రతల వలన వేడిగాలులు కారణంగా వడదెబ్బ సన్ స్ట్రోక్ డీహైడ్రేషన్ సాధారణంగా వచ్చే వ్యాధులు సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే ప్రాణాంతకం కావచ్చు కావున వడదెబ్బ పైన తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు కోరడం జరిగినది. ఇందులో భాగంగా మంచిర్యాల మార్కెట్ ప్రాంతంలోని కూరగాయల అమ్మి వారికి మరియు ట్రాఫిక్ సిబ్బందికి వడదెబ్బ అవగాహన కలిగించడము ఓఆర్ఎస్ అందుబాటులో ఇవ్వడం జరిగినది ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా వృద్ధులు గర్భవతులు చిన్నపిల్లలు తగు జాగ్రత్తలు తీసుకుంటూ 11 గంటలకు తమ కార్యక్రమాలను ముగించుకోవాలని అత్యవసర పరిస్థితిలో మాత్రమే బయటకు వెళ్లాలని అదేవిధంగా మార్కెట్లో కూరగాయలు అమ్మే మహిళలు ఇతరులు ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచుకోవాలని అదేవిధంగా మంచినీటి బాటిల్ను దగ్గర ఉంచుకొని మంచినీటిని తీసుకుంటూ ఉండాలని తల పైన గొడుగు గాని తెల్లటి వస్త్రములు గాని ధరించాలని కోరినారు నీళ్లు పళ్ళ రసాలు, కొబ్బరినీళ్లు ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి ముఖ్యంగా మనము రోజుకు కనీసం 15 గ్రాములు నీళ్లు తాగాలి లేత వర్ణం తేలికైనా కాటన్ దుస్తులు ధరించాలి ట్రాఫిక్ పోలీసులు చదువుదా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ ఎపిడి మాలిస్ట్ సుమన్ ట్రాఫిక్ సిబ్బంది రాజమౌళి మరియు ప్రజలు మార్కెట్ లోని కూరగాయలు అమ్మే స్త్రీలు పురుషులు పాల్గొన్నారు

## బాలిక విద్యను ప్రోత్సహించిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ

- జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 23**




దళితుల బాలబాలికల విద్యను ప్రోత్సహించిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని మంచిర్యాల జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భాగ్యరెడ్డి వర్మ జయంతి కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంతరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి హాజరై భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ దళిత బాల బాలికల విద్యను ప్రోత్సహించారని తెలిపారు. సంఘసంస్కర్తగా దళిత బాలికల పాఠశాలలను స్థాపించి వారి అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. సాహిత్యం, హరికథలు, ఉపన్యాసాల ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకువచ్చారని, బాల్య వివాహాలు, దేవదాసి, జోగిని వంటి దురాచారాలను నిర్మూలించడం కోసం కృషి చేశారని తెలిపారు. మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, మహానుభావులు చూపిన ఆదర్శనీయ మార్గదర్శకాలు ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణను అందరి భాగస్వామ్యంతో అమలు చేయాలి





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 23**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక మంచిర్యాల జిల్లా స్థాయి సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి గణపతి, ముఖ్య ప్రణాళిక అధికారి పాపయ్య, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, చెన్నూర్, బెల్లంపల్లి, క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్లు పద్మ, స్వాతి, సంధ్యారాణి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. రెండు పడక గదుల ఇండ్లను అర్హత మేరకు లబ్ధిదారులకు లాటరీ పద్ధతిన పారదర్శకంగా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు కేటాయించడం జరుగుతుందని, త్వరలో ప్రభుత్వం 2వ విడత ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. పింఛనుదారుల జీవన ప్రామాణికరణ ప్రక్రియ కొనసాగుతుందని, నూతన పింఛన్ల కొరకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి పథకంలో అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు వివిధ వ్యాపార రంగాలలో రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళ శక్తి భవన్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించి చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అర్హులైన వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా, రైతు బీమా పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని, వ్యవసాయ సాగు ఉత్పత్తులకు మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అదనంగా రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులు నిర్మించుకున్న ఇండ్లకు దశల వారీగా బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని, ఎవరికైనా బిల్లులు పెండింగ్ లో ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తే చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని, నిరుపేదలు గౌరవంగా జీవించడం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో అర్హులైన లబ్ధిదారులకు నగదు అందించడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, నీటి సరఫరా లో ఏదైనా సమస్య ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. విద్య రంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని, ప్రాథమిక పాఠశాల నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఉదయం అల్పాహారం పథకం త్వరలో ప్రారంభించడం జరుగుతుందని, పిల్లలలో పోషకాహార లోపాన్ని నియంత్రించేందుకు ఈ పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని దండేపల్లి, చెన్నూర్ మండలం సోమనపల్లి, బెల్లంపల్లి మండల కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను మంజూరు చేసి ఒక్కొక్క పాఠశాల 200 కోట్ల రూపాయల నిధులతో పనులు పురోగతిలో ఉన్నాయని, ఈ పాఠశాలల ద్వారా విద్యార్థులకు మరింత మెరుగైన, సౌకర్యవంతమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికి బీమా సదుపాయం కల్పించేలా ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, దివ్యాంగుల సంక్షేమంలో భాగంగా దివ్యాంగులకు మోటరైజడ్ వాహనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యవసాయంలో పంట మార్పిడి విధానము ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించి వ్యాపార, వాణిజ్య పంటలతో పాటు కూరగాయల సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని, ఈ అంశాలపై రైతు వేదికల ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో బస్తీ దవాఖానాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని, ఆయా ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీడీఓ రామకోటిరెడ్డి

## ఉపాధి హామీ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచనలు

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, మే 23(ప్రజా తీర్పు)**

అశ్వారావుపేట మండలం తిరుమలకుంట గ్రామ పంచాయతీ పరిధిలో గల కోర్స వెంకప్ప చెరువులో కొనసాగుతున్న జాతీయ ఉపాధి హామీ పథకం పనులను మండల ఎంపీడీఓ రామకోటిరెడ్డి గ్రామ సర్పంచ్ కోర్స రాజేష్ తో కలిసి పరిశీలించారు. జరుగుతున్న పనుల పురోగతి, నాణ్యత, కార్మికుల హాజరు తదితర అంశాలను ఆయన పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా చెరువు అభివృద్ధి పనులు నిబంధనలకు అనుగుణంగా, నాణ్యతతో పూర్తి చేయాలని ఎంపీడీఓ ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు గ్రామీణ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.



# బిఆర్ఎస్ నాయకునికి పరామర్శ

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి), మే 23 :**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం మొక్కట్రావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల ప్రసాద్ గత వారం రోజుల క్రితం ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా ఈదురు గాలులు వీయడంతో వాహనం అదుపు తప్పగా రోడ్డు పక్కనే ఉన్న వైర్ మెడకు కోయడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. కరీంనగర్ లోని ఓ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చిన ప్రసాద్ ను మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించి,ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, నాయకులు చల్లూరి రాంచందర్, జూపాక కుమార్, మూగల సత్యం, కొప్పుల సురేష్,యాగండ్ల మల్లేష్, మాల్యాల అంజి తదితరులున్నారు.



# ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

## జగిత్యాల అడిషనల్ కలెక్టర్ ( రెవెన్యూ) బి. ఎస్. లత

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) మే 23 :**

వరి ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేయించాలని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత అధికారులను ఆదేశించారు. శనివారం ఎండపల్లి మండలంలోని ముంజంపల్లి, మారేడ్ పల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ బి..ఎస్ లత మాట్లాడుతూ సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, ధాన్యం తూకం, నిల్వ, రవాణా ప్రక్రియల్లో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ధాన్యం తూకం వేసిన వెంటనే డాటా ఎంట్రీ,ఆన్ లైన్ చేసి రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు, గన్ని సంచులు అవసరం మేరకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల తహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, ఎంపీడీవో దొండ కృపాకర్, పౌరసరఫరాల శాఖ ఎఫ్ఐ స్వామి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సారంగాపూర్ మండలంలోని బట్టపెల్లిలో ఉపాధి హామీ పనుల పరిశీలన

## కూలీలతో కలిసి భోజనం చేసిన ఎంపీడీఓ

**సారంగాపూర్, మే23 (ప్రజా తీర్పు)**

సారంగాపూర్ మండలంలోని బట్టపెల్లి గ్రామంలో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీఓ పరిశీలించారు. పనుల నిర్వహణ, కూలీల హాజరు, పని పరిస్థితులను ఆయన పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పని ప్రదేశంలోనే కూలీలతో కలిసి భోజనం చేసి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఉపాధి హామీ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని, కూలీలకు తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# చేసిన పనులకు బిల్లులు చెల్లించండి

## మాజీ ఎంపిటిసి ఖమ్మం స్వరూప వెంకటేశం

**కోహెడ, మే 23 (ప్రజాతీర్పు)**

మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు తమ పదవీ కాలంలో చేసిన పనులను వెంటనే బిల్లులు చెల్లించాలని భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు ఖమ్మం వెంకటేశం కోహెడ మాజీ ఎంపిటిసి సభ్యురాలు ఖమ్మం స్వరూప ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తాను ఎంపీటీసీగా నాలుగు సంవత్సరాల క్రితం సిద్దిపేట జిల్లా కోహెడ మండల పరిధి వెంకటేశ్వర పల్లి గ్రామంలో సిసి రోడ్డు నిర్మించినా ఇప్పటికీ బిల్లు రాలేదని స్వరూప ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్నాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ విషయ మై స్పందించి గతంలో ప్రజాప్రతినిదులు చేపట్టిన పనులకు సంబంధించి వెంటనే బిల్లులు విడుదల చేసి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. గ్రామాల అభివృద్ధి కోసం, బిల్లులు వస్తాయనే ఆశతో అప్పులు చేసి పనులు చేస్తే ఏళ్ల తరబడి బిల్లులు రాక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. ఏంబి రికార్డయి అధికారుల వద్ద బిల్లులు రెడీగా ఉన్నా చెల్లింపులకు నోచుకోవడం లేదని వాపోయారు. ఎంపిటిసి ఎన్నికలు పూర్తయ్యే వరకు బిల్లులు రావడం కష్టమని అధికారులు పేర్కొంటున్నారని, అసలు ఎంపీటీసీ ఎన్నికలు పెడతారో లేదో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ పదవీకాలంలో ఎంపీటీసీలు, సర్పంచులు చేసిన పనులకు వెంటనే బిల్లులు చెల్లించి ఆదుకోవాలని వెంకటేశం స్వరూప విజ్ఞప్తి చేశారు. పెండింగ్ బిల్లుల విషయంలో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకోకున్నా, కనీసం కాంగ్రెస్ ప్రభుత్వమైె నా పెండింగ్ బిల్లును వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని వెంకటేశం, స్వరూప విజ్ఞప్తి చేశారు.



# రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు నిరాహార దీక్ష

## బీసీ విద్యార్థి సంఘాల మద్దతు

**పెద్దపల్లి ప్రతినిధి, మే 23,(ప్రజాతీర్పు)**

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ విద్యార్థి నాయకుడు రాకేష్ దత్తా చేపట్టిన నిరాహార దీక్షకు బీసీ విద్యార్థి సంఘాలు మద్దతు ప్రకటించాయి. ఖమ్మంలో కొనసాగుతున్న దీక్షా శిబిరాన్ని శనివారం రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం జనరల్ సెక్రటరీ పి. హరికృష్ణ యాదవ్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.13 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో పేద, బీసీ, వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థిక సమస్యల కారణంగా పలువురు విద్యార్థులు ఉన్నత విద్య కొనసాగించలేని పరిస్థితి నెలకొందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణమే బకాయిలు విడుదల చేయడంతో పాటు జీవో నంబర్--7ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని కోరారు. విద్య హక్కును పరిరక్షించే దిశగా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. దీక్షా కార్యక్రమంలో రాజం సున్నిత్, గణేష్ వెల్పుల, రాజు కుక్క, వంశీ కుక్క తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు.

# అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్‌కు టియుడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో ఘన వీడ్కోలు సన్మానం

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 23**



ఇటీవల బదిలీపై వెళ్తున్న జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ కి తెలంగాణ నూతన జర్నలిస్టుల యూనియన్ టి యు డబ్ల్యు జే, ఐజేయు, నాయకులు ఘన వీడ్కోలు పలికారు. నిర్మల్ పట్టణంలోని ఏ ఎన్ రెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు ఆయనను శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జిల్లాకు అందించిన విశేష సేవలను జర్నలిస్టులు ఈసందర్భంగా, గుర్తుచేసుకున్నారు. ఆయన తన పదవీ కాలంలో జిల్లా సమగ్ర అభివృద్ధికి, ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారానికి ఎంతో అంకితభావంతో పనిచేశారని యూనియన్ నాయకులు కొనియాడారు. ముఖ్యంగా మీడియా ప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ఆయన ఎల్లప్పుడూ సానుకూల దృక్పథంతో స్పందించేవారని, క్షేత్రస్థాయిలో జర్నలిస్టులకు ఎంతో సహకారంఅందించారని వారు కృతజ్ఞతలు తెలియజేశారు.రాబోయే రోజుల్లో వారు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, నూతన ప్రాంతంలోనూ తన విలక్షణమైన శైలితో ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.ఈఘన సన్మాన కార్యక్రమంలో టి. యు డబ్ల్యూ జె,ఐజేయు జిల్లా అధ్యక్షుడు కొండూరు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాండ్ల రాజశేఖర్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ యోగేష్,జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మలఅశోక్, సంయుక్త కార్యదర్శి సట్ల హనుమన్లు వీరితో పాటు జిల్లా సభ్యులు సిందె మహేష్, రవికుమార్,డీఎస్ మధు, గంగాధర్, నరసయ్య, శ్రీనివాస్,మహేష్ కుమార్, రవికుమార్,భోజన్న, సంతోష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం నిల్వ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి





జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 23

కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు, నిల్వ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదామును బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ మండల తహసిల్దార్ కృష్ణ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం దెబ్బతినకుండా కేటాయించిన ప్రకారం గోదాములు, రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో గోదాములకు వచ్చే ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకొని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమకు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి మండల కేంద్రంలో గల సింగరేణి క్లబ్, బూదకలాన్ గ్రామంలో గల సింగరేణి క్లబ్ లను సందర్శించి ధాన్యం నిల్వకు గల అవకాశాలను పరిశీలించారు. సింగరేణి క్లబ్ లలో ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన అనుమతులు పొందాలని అధికారులకు సూచించారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలో గల కమ్యూనిటీ హాల్ ను కాసిపేట మండల తహసిల్దార్ సునీల్ దేశ్ పాండే తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల సమత రైస్ మిల్లును మండల తహసిల్దార్ సదానందం తో కలిసి పరిశీలించి ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుండి తరలించిన ధాన్యం దిగుమతి వేగంగా చేసుకోవాలని, అవసరమైన మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని తెలిపారు. రైస్ మిల్లులకు నిర్దేశించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## యువత నైపుణ్యాలు పెంచుకొని ఉద్యోగ అవకాశాలు సాధించాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 23(ప్రజాతీర్పు ):

యువత నైపుణ్యాలు పెంచుకుని ఉద్యోగ అవకాశాలు సాధించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శనివారం, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉద్యోగ సాధనపై ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమలోని నైపుణ్యాలను పెంపొందించుకుని, లభించే ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పట్టణంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన 40 మంది అభ్యర్థులకు జిల్లా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా నియామక ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. జాతీయ స్థాయి యువ దినోత్సవాల్లో పాల్గొన్న 'పాటె మా ప్రాణం' సంగీత అకాడమీ కళాకారులను, జిల్లా నుండి జాతీయ స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. చిత్రలేఖనం, ఉపన్యాస పోటీల విజేతలకు, సాంస్కృతిక ప్రదర్శనల్లో ప్రతిభ చాటిన చిన్నారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, పరిశ్రమల శాఖ ఏడీ నరసింహారెడ్డి, ఐటీఐ ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మల్లాపూర్ లో ఘనంగా గ్రేట్ ఇండియా ఫ్యాషన్ ఫెస్టివల్ ప్రారంభోత్సవం

మేడ్చల్ మల్కాజ్గిరి/ మే 23 : ( ప్రజాతీర్పు)

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మల్లాపూర్ నోవా కళ్యాణ మండపంలో పి ఆర్ ఈవెంట్స్ అధినేత సిద్ధి రాజేందర్ ఆధ్వర్యంలో గ్రేట్ ఇండియా ఫ్యాషన్ ఫెస్టివల్ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ప్రముఖ సినీనటి రాగిణి పాల్గొని ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ మహిళలకు, పిల్లలకు నచ్చే అధునాతన వస్త్రాలు, ఆభరణాలు, అన్ని రకాల గృహోపకరణాలు, రియల్ ఎస్టేట్, పిండి వంటలు, మిఠాయిలో మొదలైన అన్ని రకాల స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, సరసమైన ధరలకు నాణ్యమైన వస్తువులను వినియోగదారులకు అందించేందుకు గ్రేట్ ఇండియా ఫ్యాషన్ ఫెస్టివల్ ఎగ్జిబిషన్ ప్రారంభించామని, మే 23 ,24 (శని ఆది)వారాలలో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10:00 వరకు ఎగ్జిబిషన్ సేల్ కొనసాగుతుందని, మల్లాపూర్ , నాచారం పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం పి ఆర్ ఈవెంట్స్ అధినేత రాజేందర్ మాట్లాడుతూ మొదటిసారి మల్లాపూర్ నోవా ఫంక్షన్ హాల్ లో ఎగ్జిబిషన్ సేల్ ఏర్పాటు చేశామని, కుటుంబ సమేతంగా అన్ని ఒకే చోట సరసమైన ధరలకు నాణ్యమైన వస్తువులను అందించేందుకు కృషి చేస్తున్నామని, భవిష్యత్తులో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మరిన్ని ప్రదేశాలలో ఏర్పాటు చేస్తామని, ముఖ్య ప్రజలుగా పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా ,రజిని, ఇతర వాసవి క్లబ్ సభ్యులు రాజకీయ ప్రముఖులు బంధుమిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గుప్తా, వాసవి క్లబ్ సభ్యులు పాండు గుప్తా, విష్ణు నాదం రేవతి, అంజనీ దేవి, శివ తదితరులు పాల్గొన్నారు.




## వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 23(ప్రజాతీర్పు )

జిల్లాలో వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటివరకు కొనుగోలు చేసిన వరి, మొక్కజొన్న ధాన్యం వివరాలను సమీక్షించారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ధాన్యం తరలింపునకు అనుగుణంగా లారీలను సమకూర్చుకోవాలన్నారు. తగినంత మంది హమాలీల ద్వారా తూకం, ధాన్యం లోడింగ్ ప్రక్రియ పూర్తి చేస్తూ ఉండాలన్నారు. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నందున, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తగిన వసతులు ఉండాలన్నారు. అధికారులంతా కొనుగోలు ప్రక్రియ పై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, డిఎం మార్క్ ఫెడ్ మహేష్, డిఆర్డిఓ విజయలక్ష్మి, హార్టికల్చర్ అధికారి రమణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు బైంసా) మే 23



నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలోని గణేష్ నగర్ కు చెందిన యనుపాతుల బాబన్న (52) అనే కూలి శనివారం అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న గత రెండు , మూడు రోజులుగా ఆయన కూలీ పనులకు వెళ్లినట్లు పీకులు తెలిపారు. శనివారం గాంధీ గంజ్ లోనీ మొక్కజొన్న కుప్ప వద్ద బాబన్న కిందపడి మరణించి ఉన్నాడు.

## జగిత్యాలలో వీధి కుక్కల స్వైరవిహారం

- ప్రజల బెంబేలు
- మున్సిపల్ కౌన్సిలర్ లావణ్య మహేష్ ఆందోళన

( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 23.



జగిత్యాల పట్టణంలోని పలు వార్డుల్లో వీధి కుక్కల బెడద తీవ్ర రూపం దాల్చింది. కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ, పిచ్చిపట్టినట్లు ప్రవర్తిస్తూ రోడ్లపై వెళ్లే వృద్ధులు, మహిళలు, చిన్నారులపై దాడులకు తెగబడుతున్నాయి. తీవ్రమైన చర్మ వ్యాధులు (సార్కోప్టిక్ మాంజ్ వంటివి) సోకిన కుక్కలు తిరుగుతుండటంతో పట్టణ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఈ చర్మ వ్యాధి వల్ల కుక్కల వెంట్రుకలు రాలిపోయి, ఒళ్లంతా పొలుసులుగా మారి భీతావహంగా కనిపిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.?ఈ తీవ్రమైన సమస్యపై 50వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ములస్తం లావణ్య మహేష్ స్పందించారు. పట్టణ ప్రజల భద్రతను దృష్ట్యా తక్షణమే చర్యలు చేపట్టాలని కోరుతూ ఆమె శనివారం మున్సిపల్ చకమిషనర్ కు ఒక అధికారిక వినతిపత్రాన్ని సమర్పించారు.

### ?అర్ధరాత్రి దాటితే బయటకు రావాలంటేనే భయంలి

?పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, నిత్యం పనుల నిమిత్తం బయటకు వచ్చే మహిళలు ఈ కుక్కల దాడికి గురవుతున్నారు. మరీ ముఖ్యంగా రాత్రి వేళల్లో ఇతర ప్రాంతాల నుండి బస్సులు, రైళ్లలో జగిత్యాల చేరుకునే ప్రయాణికులు తమ ఇళ్లకు వెళ్లాలంటే వణికిపోతున్నారు. కుక్కలు ఏ క్షణంలో ఎటువైపు నుండి వచ్చి దాడి చేస్తాయో తెలియని పరిస్థితి నెలకొంది. కొన్ని వీధుల్లో కుక్కలు వింత వింతగా అరుస్తూ, గుంపులుగా వెంటాడుతుండటంతో ప్రజలు రాత్రి సమయాల్లో ఇళ్ల నుండి బయటకు రావడానికే భయపడుతున్నారు.

### నిధులు మంజూరైనా శూన్యం

### ఏమైంది ఆ రూ. 30 లక్షల భవనం.

ఈ సందర్భంగా కౌన్సిలర్ లావణ్య మహేష్ మాట్లాడుతూ, గత మున్సిపల్ సమావేశంలోనే తాము ఈ విషయమై లిఖితపూర్వకంగా వినతిపత్రం ఇచ్చినప్పటికీ అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడం విచారకరమన్నారు. రూ. 30 లక్షల వ్యయం: 2024 సంవత్సరంలో టి.ఆర్.నగర్ నందు వీధి కుక్కలను పట్టుకుని నివాసముంచేందుకు సుమారు రూ. 30 లక్షల వ్యయంతో ఒక భవనాన్ని నిర్మించినప్పటికీ, అది ఇప్పటివరకు పూర్తి స్థాయిలో వినియోగంలోకి రాలేదని ఆమె విమర్శించారు. కుక్కల నియంత్రణ నిధులు: గత కౌన్సిల్‌లో ఒక్కో కుక్క నియంత్రణ (సంతానోత్పత్తి నిరోధక శస్త్రచికిత్సల) కొరకు రూ. 1450/- చొప్పున దాదాపు రూ. 70 లక్షలు కేటాయించారని, అయితే ఆ నిధులు ఎంతవరకు ఖర్చు చేశారో, కుక్కల సంఖ్య ఎందుకు తగ్గడం లేదో అధికారులకే తెలియాలని ఆమె మండిపడ్డారు.

### ఎన్నికల హామీలు ఏమాయ్యాయి

ఎన్నికల ప్రచార సమయంలో ఏ వార్డుకు వెళ్లినా ప్రజలు ప్రధానంగా వీధి కుక్కల సమస్యనే లేవనెత్తారని, ఆ సమయంలో సమస్యను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి ఓట్లు అడిగిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. త్వరలోనే పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకోవాలన్నారు.

### తక్షణమే కుక్కలను తరలించాలి

ఎలాంటి అవినీతికి తావులేకుండా, అత్యంత పారదర్శకంగా పట్టణంలోని వీధి కుక్కలను పట్టుకుని, వాటికి తగిన చికిత్స అందించి పట్టణం వెలుపలికి తరలించాలని కౌన్సిలర్ లావణ్య మహేష్ మున్సిపల్ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. పట్టణ ప్రజల ప్రాణాలకు, ఆరోగ్యానికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత మున్సిపాలిటీపై ఉందన్నారు.



## గీతా కార్మికులను ఆదుకోవాలి

మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి జీవన్ రెడ్డి...

( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 23.

జగిత్యాల: కల్లు గీత కార్మికులను ఆదుకోవాలని మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు కాలిపోయిన ఈత వనాన్ని మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింగాపూర్ గ్రామంలో ఈత తాటి వనం అగ్ని ప్రమాదం జరగడంతోని గీత కార్మికులు వారి వృత్తిని కోల్పోవడం బాధాకరమన్నారు. చెట్లు కాలిపోవడంతో అవి మళ్లీ గీతకు రావాలంటే కనీసం 5 నుండి 6 సంవత్సరాలు పడుతుందన్నారు. ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమం కొరకు కార్యక్రమాలు ప్రకటిస్తుందని, స్థలాలు కేటాయింపు చేస్తామని చెబుతున్న, ప్రభుత్వ స్థలాలు గ్రామాలలో కనుమరుగైపోయాయన్నారు. నర్సింగాపూర్ గ్రామంలో సర్వేనెంబర్ 437 ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నదని, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి ఈ గ్రామానికి సంబంధం లేని అందరూ కూడా దురాక్రమానికి పాల్పడుతున్నారన్నారు. నర్సింగాపూర్ గ్రామస్తులు గీతా కార్మికులు వారికి వృత్తిపరంగా ఆదుకోవడం ప్రభుత్వం బాధ్యతగా భావించాలన్నారు. అగ్నికి ఆహుతి అయిన తాటి వనం కానీ ఈతవనం కానీ తిరిగి పెంచుకోవడానికి ప్రభుత్వపరంగా 5 ఎకరాలు జీవో ఉన్నదన్నారు. స్థలం అందుబాటులో ఉందని, ఇక్కడ 10 ఎకరాలు ఇచ్చిన నష్టం లేదన్నారు. నర్సింగాపూర్ గ్రామంలో ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉందని, గీత కార్మికులకు కల్పించే అవకాశం ఉన్న చోట ముందు ఒక ఐదు ఎకరాలు కేటాయించాలన్నారు. రెండు గ్రామాలకు సంబంధించి 100 కు పైన కుటుంబాలు ఇదే వనంపై ఆధారపడి ఉన్నారన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి పెట్టి ఎక్సైజ్ శాఖ కూడా అగ్ని ప్రమాదాన్ని పరిశీలించి ఒక 10 ఎకరాల భూమిని ఇవ్వాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే మంజూరు చేయించాలని సంబంధిత శాఖకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి సూచించారు. బెల్ట్ షాపులతో గీతా వృత్తికి ప్రమాదం ఏర్పడిందన్నారు. నీర మంచిది.. ఈత కల్లు మంచిది.. నీరా కేఫ్ పెట్టాలి అని పత్రికలలో ప్రకటనకు పరిమితమయ్యాయన్నారు. గీత కార్మికుల ఉపాధి తోడ్పడేందుకు ఎక్కడ కూడా కేఫ్ లు పెట్టింది లేదన్నారు. కానీ నరసింగాపూర్ గ్రామంలో కనీసం 10కి తక్కువ బెల్టు షాపులు ఉండవని, ఆన్లైన్లో బుక్ చేసుకున్నట్టు ఫోన్ చేస్తే సప్లై చేస్తున్నారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు.అనుమతి పొందే వైన్ షాపులకు నిబంధనలు ఉంటాయని, బెల్ట్ షాపులకు నిబంధనలు లేవు.. 24 అవర్స్ ఆన్లైన్ సప్లై జరుగుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినట్టయితే బెల్టు షాపులు రద్దు చేస్తామని, గీతా కార్మికుల ఉపాధికి తోడ్పడడమే కాకుండా ప్రజా ఆరోగ్యం ప్రదానం అని అన్నారు. వైన్ షాప్ బెల్ట్ షాప్ లతో ప్రభుత్వానికి ఎంత ఆదాయం వస్తుందో కానీ వైద్యపరంగా గ్రామాలలో లక్ష కోట్లకు పైగా ప్రతి సంవత్సరం నిరుపేద కుటుంబాలపై భారం పడుతుందన్నారు. వైన్స్ షాప్ బెల్ షాప్ పై పెట్టే దృష్టి గీతా కార్మికులపై పెట్టాలని, ఉపాధితో బాగుపడతారని జీవన్ రెడ్డి సూచించారు. గీత కార్మికులకు ప్రోత్సాహం అనేది కేవలం కాగితాలలో కనబడుతున్నదని, అది కార్యరూపంలో కనబడటం లేదన్నారు. గీత కార్మికుల ఉపాధిని ప్రోత్సహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు.

# జొన్న పంట కొనుగోలుపై జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ సమీక్ష

(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు బైంసా) మే 23



జొన్న పంట కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా చేపడతామని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి ఆయన బైంసాలో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ శనివారం బైంసా సబ్ కలెక్టర్ కార్యాలయంలో జొన్న పంట కొనుగోలు ప్రక్రియపై సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోలు ప్రక్రియను ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేస్తామని, రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేశామని, సరిపడినంత మంది హమాలీలు, లారీల ద్వారా కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోందని కలెక్టర్ వివరించారు. ఇప్పటివరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు, పూర్తయిన కొనుగోలు ప్రక్రియ, ఇంకా కొనుగోలు చేయాల్సిన పంట వివరాలను ఆయన తెలియజేశారు. ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, పంటల అమ్మకంలో రైతులకు ఇబ్బందులు కలగకూడదని, కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోదాములకు తరలించాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఉంచాలని ఆదేశించారు. భైంసా డివిజన్ మండలాల వారీగా పంటల కొనుగోలు వివరాలను తహసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పటేల్, తహసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతు పేరుతో ఆయిల్ ఫెడ్‌పై దాడి... అసలు లబ్ధిదారులు ఎవరు?

- 1. ప్రైవేట్ కంపెనీల ప్రయోజనాల కోసమే ఆయిల్ ఫెడ్‌పై కుట్రలు: మద్దినేని వెంకట్ ఆగ్రహం
- 2. అధికారులను టార్గెట్ చేస్తూ సంస్థను డిమోరలైజ్ చేసేందుకు సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు
- 3. ప్రైవేట్ శక్తుల చేతుల్లో 'కీలు బొమ్మలు'గా మారి స్వార్థ ప్రయోజనాల కోసం చూస్తే నష్టపోయేది రైతులే

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, మే 24(ప్రజా తీర్పు )**



అశ్వారావుపేట తెలంగాణ ఆయిల్ ఫెడ్ సంస్థపై, దాని అధికారులపై కొందరు వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా కావాలనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయిల్ పామ్ రైతు, ఆయిల్ పామ్ వెల్‌విషర్ మద్దినేని వెంకట్ తీవ్రంగా ఖండించారు. రైతు సంక్షేమం పేరుతో మాట్లాడుతున్న వారి అసలు ఉద్దేశాలు, వారి వెనుక ఉన్న కుట్రలు ఇప్పుడు ప్రజలకు స్పష్టమవుతున్నాయని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫెడ్‌కు సంబంధించిన కొన్ని కీలక విషయాలను ప్రజల ముందుంచారు. ప్రైవేట్ కంపెనీల ప్రయోజనాల కోసమే ఆయిల్ ఫెడ్‌పై కుట్రలు: మద్దినేని వెంకట్ ఆగ్రహం. ఆయిల్ ఫెడ్ వల్ల రైతులు నష్టపోతున్నారనే భ్రమలు కల్పించి, రైతులను ప్రైవేట్ కంపెనీల వైపు మళ్లించడమే ఈ అసత్య ప్రచారాల వెనుక ఉన్న అసలు ఉద్దేశమని మద్దినేని వెంకట్ ఆరోపించారు. ఒకవేళ ఆయిల్ ఫెడ్ నష్టాలపాలై మూతపడితే రాష్ట్రంలో ప్రైవేట్ కంపెనీల ఏకపక్ష ఆధిపత్యం ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు. అప్పుడు ధరల విషయంలో రైతులు పూర్తిగా ప్రైవేట్ సంస్థల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రచారాలు చేస్తున్న వారు ప్రైవేట్ శక్తుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారారని విమర్శించారు. అధికారులను టార్గెట్ చేస్తూ సంస్థను డిమోరలైజ్ చేసేందుకు సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు. రాత్రింబవళ్లు కష్టపడుతున్న ఆయిల్ ఫెడ్ ఉద్యోగులు, అధికారులను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ వారి మనోధైర్యాన్ని దెబ్బతీయడానికి కొందరు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని వెంకట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంస్థను, అధికారులను బద్నాం చేయడానికి సోషల్ మీడియాలో చేస్తున్న ఇటువంటి ప్రయత్నాలను రైతులు నమ్మవద్దని కోరారు. ప్రైవేట్ కంపెనీల ఒత్తిడి వల్లే తోటల గెలల కొనుగోలు ఆగిపోయిందనే ప్రచారంలో ఎలాంటి నిజం లేదన్నారు. ఖమ్మం, కొత్తగూడెం వంటి జిల్లాల్లో కొత్తగా సాగులోకి వచ్చిన లేత తోటల గెలలను కొనుగోలు చేయాలా లేదా అనే విషయంలో సాంకేతిక ప్రమాణాలు పాటించడం సంస్థ బాధ్యత అని గుర్తుచేశారు. రాష్ట్రంలోని రైతుల సమగ్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పనిచేసేది ప్రభుత్వ సంస్థేనని ఆయన స్పష్టం చేశారు.

### ప్రైవేట్ శక్తుల చేతుల్లో 'కీలుబొమ్మలు'గా మారి స్వార్థ ప్రయోజనాల కోసం చూస్తే నష్టపోయేది రైతులే

ఆయిల్ ఫెడ్ చరిత్రను, దాని పనితీరును పరిశీలిస్తే వాస్తవాలు స్పష్టంగా తెలుస్తాయని మద్దినేని వెంకట్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆయిల్ పామ్ రైతులకు ఇప్పటివరకు అత్యధిక ధర ఇచ్చింది, ఇప్పటికీ ఇస్తోంది తెలంగాణ ఆయిల్ ఫెడ్ మాత్రమేనని గుర్తుచేశారు. అలాగే సాంకేతిక ప్రమాణాలు పాటిస్తూ రైతులకు మెరుగైన రికవరీ అందించి వారిని లాభాల్లో భాగస్వాములను చేసిన సంస్థ కూడా ఇదేనన్నారు. ఆయిల్ ఫెడ్ అనేది లాభాపేక్షతో నడిచే ప్రైవేట్ సంస్థ కాదని, సంస్థకు నష్టం వచ్చినా భరిస్తుంది గానీ రైతుకు నష్టం చేసే పని ఎన్నడూ చేయలేదని, భవిష్యత్తులో కూడా చేయబోదని స్పష్టం చేశారు. ఇలాంటి రైతు అనుకూల సంస్థను ఆరోపణలతో బలహీనపరచాలని చూస్తే చివరికి నష్టపోయేది రైతులేనని హెచ్చరించారు. దళారుల లాభాల కోసం రైతుల భవిష్యత్తుతో ఆటలాడే స్వార్థపరుల మాటలను నమ్మి మోసపోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.



## కార్మిక నేత మిర్యాల రాజిరెడ్డికి ఆత్మీయ సన్మానం

**గోదావరిఖని మే 23 ,(ప్రజా తీర్పు)**

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డికి మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించిన సందర్భంగా శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఆవరణలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ జాహెద్ పాషా శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి రాజిరెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా జాహెద్ పాషా మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా కార్మిక నేతగా కొనసాగుతున్న మిర్యాల రాజిరెడ్డి కార్మికుల హక్కుల సాధనలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఆయన భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. సభ్యత్వ నమోదు ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన రాజిరెడ్డికి పలువురు కార్మిక నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అడ్డగట్ల గోపి, నూతి రాజ్‌కుమార్, జనగామ మల్లేష్, దూట శేషగిరి, చల్ల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బి ఆర్ స్. గ్రామశాఖ అధ్యక్షుడి పై కాంగ్రెస్ కార్యకర్తలదాడి

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు) మే 23**

భద్రాద్రి కొత్తగూడెం :టేకులపల్లి మండలం, ప్రెగళ్లపాడు పంచాయతీ లో అర్ధ రాత్రి సుమారు గా 12 గంటల ప్రాంతం లో ఇంట్లో పడుకొని ఉన్న బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్త కొండబత్తుల శ్యాముని కాంగ్రెస్ కార్యకర్తలు నర్సింగ్ సుదీప్, నర్సింగ్ రవి, శ్రీనివాస్, నర్సింగ్ రేవంత్ , లక్ష్మీనారాయణ అను వ్యక్తులు అకారణ ముగా కర్రలతో, దాడి చేయడం జరిగింది వారి కుటుంబాన్ని మనోధైర్యాన్ని ఇస్తూ బి .ఆర్ఎస్ పార్టీ మాజీ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్ టీబీజేఎస్కే నాయకులు రంగనాథ్ నియోజకవర్గ నాయకులు చీమల సత్యనారాయణ ఇల్లందు మండల అధ్యక్షులు శీలం రమేష్ ఘాజి కుమ్మరి కిరణ్ రాజు ,రంగా, కొండ బత్తుల సత్యం, నాగేశ్వరరావు, దన్ను ఎలగోటి మమత, కొండ బత్తుల వేణు, తదితరులు పాల్గొనడం జరిగింది. బి ఆర్ ఎస్ కార్యకర్తలపై దాడులకు పాల్పడితే భవిష్యత్తులో మూల్య చెల్లించక తప్పదని ఆ దుండగులను వెంటనే అరెస్టు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని చెయ్యని యెడల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించడం జరిగింది.

## పాలీసెట్ లో ప్రతిభ చాటిన ఐకాన్ అకాడమీ విద్యార్థి

- స్టేట్ 163 ర్యాంకు సాధించి వన్నె తెచ్చిన శ్రీమాన్
- విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించిన డైరెక్టర్ మహేందర్

**హుస్నాబాద్ మే 23 ప్రజా తీర్పు**



పాలీసెట్ ఫలితాలు శనివారం వెలువడ్డాయి.హుస్నాబాద్ పట్టణంలో గల ఐకాన్ అకాడమీలో కోచింగ్ తీసుకున్న గూళ్ళ శ్రీ రామన్ అత్యంత ప్రతిభ కనబరిచి మంచి ర్యాంకును సాధించాడు. మారుమూల ప్రాంతంలో సైతం మేము దేనికి తీసిపోము అనే విధంగా నిరూపించి ఐకాన్ అకాడమీ విద్యార్థులు ర్యాంకు సాధించారు. దీంతో ప్రశంసల వెల్లువతో పాటు ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందనలు వెల్లువెత్తాయి. అకాడమీ స్థాపించిన అనాతికాలంలోనే మంచి ఫలితాలు రావడంతో హుస్నాబాద్ పట్టణంలో ఐకాన్ అకాడమీ పేరు మార్మోగిపోయింది. హుస్నాబాద్ పట్టణంలో గల మేడి బావి సందిలో స్థాపించిన ఐకాన్ అకాడమీ కోచింగ్ సెంటర్ ఏ సంస్థలు సాధించలేని విధంగా ర్యాంకును తీసుకురావడం, అధ్యాపక బృందానికి ఉన్న అంకితభావం, కార్పొరేట్ కు దీటుగా కోచింగ్ ను అందించడం వల్లే ఈ ర్యాంకు సాధ్యమైందని అకాడమీ డైరెక్టర్ మహేందర్ సగౌరవంగా చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు మంచి కోచింగ్ ను అందించి తద్వారా విద్యార్థులను నిష్ణాతులుగా తయారు చేయడమే ఈ అకాడమీ లక్ష్యమన్నారు. పాలీసెట్ లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు డైరెక్టర్ మహేందర్ శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. భవిష్యత్తులో మరెన్నో ర్యాంకులు సాధించి విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



## సాలెహ్ నగర్ ఈద్గాలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, సిపి

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మే 23**

నగరంలోని రేకుర్తి సాలెహ్ నగర్ ఈదుల్ అజ్హా బక్రీద్ పండుగ ఏర్పాట్ల నిమిత్తం ఈద్గాను శనివారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఆర్డీఓ మహేశ్వర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్ కొత్తపల్లి సీఐ కోటేశ్వర్ ఎస్సై సాశీబమూర్తి తహసిల్దార్ లక్ష్మి లతోపాటు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ఎంఐఎం పార్టీ కార్పొరేటర్లు ఇబ్రహీం బియబాని, మాజీద్ హుస్సేన్, ఎస్సార్ డెకోరేటర్ యజమాని రిజ్వాన్ తదితరులు హాజరయ్యారు. బక్రీద్ సందర్భంగా వేసవికాలం దృష్ట్యా ఈద్గాలో చేయాల్సిన ఏర్పాట్లపై గులాం అహ్మద్ హుస్సేన్ జిల్లా కలెక్టర్ కు, సిపికి విజ్ఞప్తి చేశారు.

## రీజనల్ రింగ్ రోడ్ భూ సేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలి

- నేషనల్ హైవే అధికారులకు భూమిని అప్పగించాలి
- జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**సిద్దిపేట మే 23(ప్రజా తీర్పు ప్రతినిధి )::**



శనివారం గజ్వేల్ పట్టణంలోని సమీకృత కార్యాలయ సముదాయంలోని ఆర్డీఓ ఛాంబర్ లో రీజనల్ రింగ్ రోడ్డు భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయడం కోసం రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్, ఆర్డీఓ చంద్రకళ తో కలసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రీజినల్ రింగ్ రోడ్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఈ పెద్ద ప్రాజెక్టును మన జిల్లాలో రాయపోల్, వర్గల్, మర్కుక్, గజ్వేల్, జగదేవ్ పూర్ మండలాల ద్వారా వెళ్తుందని భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చెయ్యాలని ఆదేశించారు. ఆయా మండలాల వారిగా భూ సేకరణ వివరాల గూర్చి రెవెన్యూ అధికారులతో చర్చించి ఆయా గ్రామాల వారిగా ఒక పక్క ప్రణాళిక తో భూ సేకరణ చేయాలని రీజనల్ రింగ్ రోడ్డు వలన ఆయా ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయి క్లుప్తంగా వారికి వివరించాలి. ఆయా గ్రామాల్లో భూమిని సేకరించి నష్టపరిహారం అందిన తర్వాత వారి నుండి భూమి రెవెన్యూ అధికారులు అధీనంలోకి తీసుకోవాలి. ఈ మొత్తం ప్రక్రియలను ఆర్డీఓ ఆధ్వర్యంలో తహసీల్దార్లు ఇతర సిబ్బంది భూ సేకరణ యుద్ధ ప్రాతిపదకన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూ సేకరణ పూర్తి చేసిన నేషనల్ హైవే అధికారులకు నియమావళి ప్రకారం వారికి అప్పగించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహశీల్దార్లు, డిటి, అర్ ఐ లు తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ-నీట్ విలీనం!

### జాతీయ స్థాయిలో ఏకీకృత ప్రవేశ పరీక్షకు కేంద్రం యోచన

న్యూఢిల్లీ: దేశంలో ఇంజినీరింగ్, వైద్య విద్య ప్రవేశాల కోసం ఒకే విధమైన జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షను ప్రవేశపెట్టే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది. నీట్-యూజీ 2026 పేపర్ లీక్ ఉదంతం నేపథ్యంలో పరీక్షా విధానాల్లో సంస్కరణలపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన పార్లమెంటరీ కమిటీకి అధికారులు ఈ ప్రతిపాదనను వెల్లడించారు. ఇస్రో మాజీ చైర్మన్ రాధాకృష్ణన్ నేతృత్వంలోని హై లెవెల్ కమిటీ సిఫార్సుల మేరకు ఈ ప్రతిపాదన తెరపైకి వచ్చింది.

## ఏళ్లుగా ఒకేచోటే.. బదిలీల్లో పారదర్శకత ఎక్కడ?

### కలెక్టరేట్ మారినా.. ఆడిట్ కార్యాలయం మాత్రం ఆబిడ్స్‌లోనే

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే.23**



ప్రభుత్వం నాలుగేళ్లు పూర్తి చేసిన ఉద్యోగులను తప్పనిసరిగా బదిలీ చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ఆడిట్ విభాగంలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పారదర్శకత కోసం ఆన్లైన్ కౌన్సెలింగ్, ఆప్షన్లు ఇచ్చినప్పటికీ, అమలులో అనేక లోపాలు బయటపడుతున్నాయి .హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలను చార్మినార్ జోన్‌లో కలిపి చూపించడం వివాదాస్పదంగా మారింది.ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాను ప్రత్యేక యూనిట్‌గా చూపక పోవడంపై ఉద్యోగుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. 67 పోస్టులకు గాను 61 మంది పనిచేస్తుండగా,కొంతమంది ఉద్యోగులు ఏడు నుంచి తొమ్మిదేళ్లుగా ఒకేచోటే కొనసాగుతున్నారు.బదిలీలు తప్పనిసరి అయినప్పటికీ, రాజకీయ మరియు ఆర్థిక ప్రభావంతో కొందరు ఉద్యోగులు తమ స్థానాలను వదలకుండా కొనసాగుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇతర జిల్లాల నుంచి బదిలీపై వచ్చిన ఉద్యోగులకు సరైన ఆప్షన్లు లేకపోవడం వల్ల,వారికి ముఖ్యమైన పోస్టులు కాకుండా లూప్‌లైన్ పోస్టులు కేటాయిస్తున్నట్లు సమాచారం.దీంతో న్యాయం జరగడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇక కలెక్టరేట్ ఖైరతాబాద్ నుంచి కొంగరకు మారినప్పటికీ,జిల్లా ఆడిట్ కార్యాలయం మాత్రం ఆబిడ్స్‌లోనే కొనసాగుతోంది.ఇది పరిపాలనా పారదర్శకతపై సందేహాలు రేకెత్తిస్తోంది.కార్యాలయంలో పని చేస్తున్న తొమ్మిది మందిలో ముగ్గురు ఆడిటర్లు తొమ్మిదేళ్లుగా ఒకేచోటే కొనసాగుతుండటం గమనార్హం. గ్రామపంచాయతీలు,మున్సిపాలిటీలు, ప్రభుత్వ శాఖల్లో ఆడిట్ తనిఖీలు సరిగా జరగడం లేదని, కేవలం నామమాత్రపు పరిశీలనలతో నివేదికలు పంపుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. అంతేకాదు, కొంతమంది ఆడిటర్లు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. మొత్తంగా, బదిలీ విధానం పారదర్శకంగా అమలు కాకపోవడం, ప్రభావశక్తుల జోక్యం పెరగడం వల్ల నిజాయితీగా పనిచేసే ఉద్యోగులు నష్టపోతుండగా, వ్యవస్థపై విశ్వాసం దెబ్బతింటోంది.

### రాజకీయ అండతో ఏళ్లుగా ఒకేచోటే ఉద్యోగులు

రాజకీయ నాయకుల సహకారంతో కొంతమంది జిల్లా ఉద్యోగులు ఏళ్లుగా ఒకేచోటే కొనసాగుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం బదిలీలపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ, అమలులో పారదర్శకత లోపిస్తున్నట్లు తెలుస్తోంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఉద్యోగులకు సరైన అవకాశాలు లేకపోవడంతో అసంతృప్తి పెరుగుతోంది. ఈ పరిస్థితులపై అధికారులు దృష్టి సారించి, బదిలీలను నిష్పక్షపాతంగా అమలు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

## దౌర్జన్యాలు కాదు అభివృద్ధి చేసి చూపించండి

- నిందలు వేయడం మానుకోకపోతే సరైన రీతిలో బుద్ధి చెప్తాం
- మైలార భీమా, చిరుమని సురేష్

**పటాన్ చేరు ప్రతినిధి, మే 24 (ప్రజాతీర్పు)**



గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కాజీపల్లి ఎనిమిదో వార్డు కౌన్సిలర్ భర్త అరికెల సురేష్ తప్పు తాను చేసి నిందలు తమపై వేయడం సరైన పద్ధతి కాదని గ్రామస్తులు మైలారం భీమా, చిరుమని సురేష్, శాగ అశోక్ హెచ్చరించారు. శనివారం మైలారం భీమా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. 8వ వార్డు కౌన్సిలర్ సంధ్య భర్త అరకెల సురేష్ తానే కౌన్సిలర్ అన్న భ్రమలో విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారని ఈమధ్య ఓ క్రషర్ వద్ద కు వెళ్లి యజమాన్యంపై దురుసుగా ప్రవర్తించి డబ్బులు డిమాండ్ చేసి డబ్బులు ఇవ్వకపోతే క్రషర్ మోయిస్తామని బెదిరింపులకు పాల్పడడంతో యజమాన్యం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దానికి తనపై పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు ఇదంతా చేస్తున్నార అనడం సిగ్గుచేయడానికి విమర్శించారు. దౌర్జన్యాలు బెదిరింపులు కాదు ప్రజలు అధికారం ఇచ్చి గెలిపించినందుకు అభివృద్ధి చేసి చూపించాలి తప్ప వసుళ్ళకు పాల్పడుతూ తప్పులను కపిపుచ్చుకునే విధంగా ఇతరులపై ఆ బాండాలు మోపడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు.ఏ ఆధారాలు లేకుండా కేసులు నమోదు కావని తప్పులు మీరు చేసి నిందలు మాపై మోపితే తగదన్నారు. దండే రమాకాంత్ శ్రవణ్ లు ఎన్నికల సమయంలో అరికెల సంధ్య గెలుపుకు ఎంతో కృషి చేశారు కానీ వారి భర్త ఎంతకు దిగజారాడో గమనించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు సేవ చేసే వ్యక్తులను మాత్రమే ఎన్నుకోవాలి తప్ప పదవిని అడ్డం పెట్టుకొని అక్రమ బెదిరింపులకు వస్తులకు పాల్పడడం సరైన పద్ధతి కాదని వారి పార్టీలో నాయకులకు మీరు చేసే చేష్టలు నచ్చకే వారే కేసులు చేయించారని విమర్శించారు. మరోసారి తమపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సరైన రీతిలో బుద్ధి చెప్తామని హెచ్చరించారు. పర్వేద వీరాస్వామి, ఎండీ ఖాజా, చిరుమని చంద్రయ్య చిట్ల మహేష్, చిరుమని శ్యామ్ బాబు, చిట్లగిరి, చిరుమని జనార్దన్,కొండా లక్ష్మణ్, చిరుమని అభిమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్‌లో రూ.1.21 కోట్ల అభివృద్ధి పనులు

**ఖానాపూర్,మే 23(ప్రజా తీర్పు ప్రతినిధి):**



నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన పత్రికా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ,ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమం, పట్టణాభివృద్ధి లక్ష్యంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని బొడ్డాని కుంట సుందరీకరణ అభివృద్ధి పనులను సుమారు రూ.1 కోటి 21 లక్షల వ్యయంతో చేపడుతున్నట్లు వెల్లడించారు.రాష్ట్ర ఎక్సైజ్ శాఖ,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం మధ్యాహ్నం 1:30 గంటలకు ముఖ్య అతిథిగా హాజరై ఈ పనులకు శ్రీకారం చుడనున్నట్లు తెలిపారు.బొడ్డాని కుంట అభివృద్ధి ద్వారా ఖానాపూర్ పట్టణ సౌందర్యం మరింత పెరుగుతుందని, ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం అందుబాటులోకి వస్తుందని నాయకులు పేర్కొన్నారు.అదేవిధంగా దస్తూరాబాద్ మండల కేంద్రంలో రూ.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన పీహెచ్‌సీ సబ్ సెంటర్ నిర్మాణ పనులను కూడా మంత్రి ప్రారంభించనున్నారని తెలిపారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.ఖానాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు ప్రజలు,పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.ఈ పత్రికా సమావేశంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం,డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజూరా సత్యం,7వ వార్డు కౌన్సిలర్ నిమ్మళ రమేష్, ఖానాపూర్ పట్టణ అధ్యక్షుడు గొర్రె గంగాధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగిలి శంకర్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాజు నాయక్, కౌన్సిలర్ జమాల్ కురేషి, మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ షౌకత్ పాషా, అమానుల్లా ఖాన్, జన్నారపు శంకర్, కుర్మా శ్రీను, శేషాద్రి, చింతపండు రవి, మేధారి రాజేశ్వర్, ద్యావతి రాజేశ్వర్, ముగ్గునూరి శ్రీహరి, మడిగెల గంగాధర్, ఝాయర్, సంతోష్ గౌడ్, రాము తదితరులు పాల్గొన్నారు.




## మా తండ్రి కొనుగోలు చేసిన భూమి, అక్రమంగా పట్టా చేసుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

- మాసాయిపేట తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా.
- తాసిల్దార్ కు వినతిపత్రం అందజేత.
- సానుకూలంగా స్పందించిన ఎమ్మార్వో జ్ఞాన జ్యోతి.

**( వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) మే 23.**

మెదక్ జిల్లా మాసాయిపేట మండల పరిధిలోని పోతినపల్లి గ్రామానికి చెందిన బర్రె సత్తయ్య తండ్రి,కీ.శే.పెంటయ్య ఎస్సీ మాదిగ , పోతినపల్లి,మా తండ్రి పెంటయ్య మా గ్రామంలో గల సర్వే నెంబర్ 203 లో 0-25 గుంటల భూమిని 1993 మా తండ్రి కొనుగోలు చేసినాడు అప్పటి నుండి మేమే కాస్తు చేస్తు కబ్జాలో ఉన్నాము. ఈ భూమిని కొద్ది రోజుల క్రితం మా గ్రామానికి చెందిన,మా పాలి వ్యక్తి రెవెన్యూ శాఖలో ఉద్యోగం చేస్తున్న బర్రె బాబు అక్రమంగా మాకు తెలియకుండా తన పేరున రికార్డుకు నమోదు చేయించుకున్నాడు అని.ఈ విషయం విచారణ జరిపి భూమిని అక్రమంగా తన పేరు పై నమోదు చేయించుకున్న బర్రె బాబుని సస్పెండ్ చేసి మాకు తగున్యాయం చేయగలరని మాసాయిపేట తాసిల్దార్ ఆఫీస్ ముందు కుటుంబ సభ్యులతో ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళన కు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పరమేష్ మాదిగ మండల ఎమ్మార్పీఎస్ బాస్కర్ మాదిగ , బాలు మాదిగ తదితరులు మద్దతు తెలిపారు. ఈ భూవివాదంపై తహసీల్దార్ జ్ఞాన జ్యోతిని వివరణ కోరగా సానుకూలంగా స్పందించి విచారణ జరిపితగు న్యాయం చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.




## ట్రాన్స్‌ఫార్మర్ల కాపర్ వైర్ చోరీ ముఠా అరెస్ట్

- రూ.లక్ష విలువైన సామగ్రి స్వాధీనం
- నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**గోదావరిఖని, మే 23,( ప్రజా తీర్పు)**

పంట పొలాలు, రహదారుల వెంట ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ వైర్లు చోరీ చేస్తున్న అంతర్‌జిల్లా ముఠాను రామగిరి పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.80 వేల విలువైన కాపర్ వైర్, రూ.20 వేల విలువైన ఏసీ ఔటర్, రెండు మోటార్ బైక్‌లు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్‌రెడ్డి తెలిపారు. శనివారం రామగిరి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, మంథని సీఐ బొల్లపల్లి రాజుతో కలిసి కేసు వివరాలను వెల్లడించారు. నమ్మదగిన సమాచారం మేరకు కల్వచర్ల మారుతీనగర్ హనుమాన్ ఆలయం వద్ద దొంగిలించిన సామగ్రిని తరలిస్తుండగా సుల్తానాబాద్ మండలం దేవునిపల్లికి చెందిన శీర్ల లచ్చయ్య, మోటం దేవేందర్, మోటం జంపయ్య, మోటం అజయ్‌లను ఎస్‌ఐ తాడవేని శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరంతా దగ్గరి బంధువులని, ప్రస్తుతం రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో నివాసం ఉంటున్నారని చెప్పారు. నిందితులు ముఠాగా ఏర్పడి రామగిరి మండలం పన్నూరులోని జేఎన్‌టీయూ కళాశాల సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్, మంథని ప్రాంతంలోని అయ్యగారు చెరువు కట్ట, కూచిరాజ్‌పల్లి, అక్కేపల్లి ట్రాన్స్‌ఫార్మర్లు, సుల్తానాబాద్ మండలం భూపతిపూర్, అంతర్గాం మండలం కుందనపల్లి పంప్‌హౌస్ సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్లు, అలాగే కల్వచర్ల కృష్ణవేణి పాఠశాలలోని ఏసీ ఔటర్ చోరీలకు పాల్పడినట్లు విచారణలో తేలిందన్నారు. దొంగిలించిన రాగి వైర్లు, ఏసీ ఔటర్‌ను మోటార్ బైక్‌లపై తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన రామగిరి ఎస్‌ఐలు తాడవేని శ్రీనివాస్, దివ్యతో పాటు సిబ్బంది అభిషేక్, రమేష్, రాజ్‌కుమార్‌లను డీసీపీ, ఏసీపీలు అభినందించారు.




## మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా 'మన పోస్టర్' యాప్ ప్రారంభం

- మంథని యువకుడు స్వదేశ్ ఆవిష్కరణకు ప్రశంసలు

**మంథని, మే-23(ప్రజాతీర్పు)**

మంథని మున్సిపల్ పరిధిలోని 5వ వార్డుకు చెందిన యువకుడు నాగల్లి స్వదేశ్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన 'మన పోస్టర్' యాప్‌ను తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని వినూత్న ఆవిష్కరణలు రూపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు. పోస్టర్లు రూపొందించేందుకు ఎక్కువ సమయం, సాంకేతిక పరిజ్ఞానం అవసరమయ్యే పరిస్థితుల్లో, మొబైల్ ఫోన్ ద్వారానే కొద్ది నిమిషాల్లో సులభంగా పోస్టర్లు తయారు చేసుకునే విధంగా ఈ యాప్‌ను రూపకల్పన చేయడం విశేషమని మంత్రి అన్నారు. ప్రజలకు, ముఖ్యంగా యువతకు ఉపయోగపడే సాంకేతిక పరిష్కారాలను అందించే దిశగా ఇలాంటి ప్రయత్నాలు మరింత పెరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగల్లి స్వదేశ్‌తో పాటు పలువురు యువకులు, మిత్రులు, అభిమానులు పాల్గొన్నారు. భవిష్యత్తులో మరిన్ని అత్యుత్తమ ఆవిష్కరణలు రూపొందించాలని స్వదేశ్‌ను మంత్రి అభినందించారు. యువత ప్రతిభకు ప్రభుత్వం అండగా ఉంటుందని, సాంకేతిక రంగంలో కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చే వారికి ప్రోత్సాహం అందిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. 'మన పోస్టర్' యాప్ ప్రారంభం స్థానిక యువతలో ఉత్సాహాన్ని నింపడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా సాంకేతిక రంగంలో ప్రతిభావంతులు వెలుగులోకి వస్తున్నారనే విషయాన్ని మరోసారి చాటిచెప్పిందని కార్యక్రమానికి హాజరైన వారు అభిప్రాయపడ్డారు.



## 2వ..రోజుకు చేరిన వీఓఏల దీక్ష

వివోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, మే 24 (ప్రజా తీర్పు )**

అశ్వారావుపేట మండలంలో ఐకెపి (సెర్ప్) పరిధిలో పని చేస్తున్న వీఓఏలు తమ పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ వీఓఏ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెలో ఐకేపీ వివోఏల జాక్ కమిటీ పాల్గొని పాత ఎంపీడీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. దీక్ష రెండో రోజుకి చేరుకున్న సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 363/2025 అలాగే జీఓ 302/2022 ప్రకారం అమలు చేయాల్సిన పలు అంశాలు ఇంకా అమలులోకి రాలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు తప్ప ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. ఇకనైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి వీఓఏ లకు నెలకు రూ. 25 వేలు వేతనం ఇవ్వాలని, పదోన్నతులు, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.అలానే జీవో నెం. 58ను సవరించి వేతనాలను వివోఏల వ్యక్తిగత ఖాతాలో నేరుగా జమ చేయాలని ఐకేపీ వివోఏ సంఘ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. రూ. 10 లక్షల భీమా సౌకర్యంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రకమైన డ్రెస్ కోడ్, ఐడి కార్డులు ఇవ్వాలని సంఘ సభ్యులు విజ్ఞప్తి చేశారు. వివోఏలకు టాప్,నెట్ సౌకర్యం కల్పించాలని, గ్రేడింగ్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వివోఏ ముఖ్య సభ్యులు మాట్లాడుతూ వివోఏలపై పనిభారం పెరిగిందని, పనికి తగ్గ వేతనం అందటం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని ఘాటుగా హెచ్చరించారు. వెంటనే వివోఏల సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో మరిన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క సంక్షేమ కార్యక్రమానికి వివోఏలు నిమగ్నమై కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని తెలిపారు. ప్రస్తుతం మాకిచ్చే నెలసరి జీతం కంటే ప్రభుత్వ పరంగా మాకు కల్పించే పనులకు అయ్యే చార్జీలు(ప్రయాణ)ఖర్చులు ఎక్కువ అవుతున్నాయని ఆవేదన చెందారు. ఇంక వారు మాట్లాడుతూ మా కుటుంబ పోషణ భారంగా మారిందని దీక్ష శిబిరంలో కంటతడి పెట్టిన వివోఏలు. మాకు న్యాయం జరిగే అంతవరకు న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాధ్యత సంఘం యూనియన్ సభ్యులు, వివోఏలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




## కార్మికుల వేతనాల పెంపుపై స్పష్టత లేదు

- సీఎం ప్రకటనతో కార్మికుల్లో అయోమయం
- టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు తోకల రమేష్ విమర్శ

**గోదావరిఖని, మే 23,(ప్రజా తీర్పు)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కార్మికుల వేతనాల పెంపులో స్పష్టత, సమగ్రత లేవని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు తోకల రమేష్ విమర్శించారు. శుక్రవారం గోదావరిఖనిలో టీయూసీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కోటి 11 లక్షల మంది కార్మికులకు వేతనాలు పెంచుతున్నట్లు ప్రకటించినప్పటికీ, గతంలో ఎప్పుడూ లేని విధంగా మూడు జోన్లుగా విభజించడం కార్మికుల్లో అనుమానాలకు దారితీస్తోందన్నారు. రాష్ట్రంలో 73 షెడ్యూల్ ఉద్యోగ విభాగాలు ఉండగా, 2021లో ఐదు జీవోల ద్వారా ప్రాథమిక వేతనం రూ.18 వేలు నిర్ణయించిన విషయాన్ని ప్రభుత్వం విస్మరించిందన్నారు.

ప్రాథమిక వేతనాల పెంపుపై స్పష్టత ఇవ్వకుండా, కరువు భత్యం (వీడీఏ) అంశాన్ని ప్రస్తావించకుండా ఏకమొత్తంగా వేతనాల పెంపు ప్రకటించడం సరైన విధానం కాదని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి ప్రకటించిన వేతనాలు ఏ రంగ కార్మికులకు వర్తిస్తాయో కూడా వెల్లడించలేదన్నారు. ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులకు ప్రస్తుతం జీవో--11 ప్రకారం అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ.13,098, సెమీ స్కిల్డ్‌కు రూ.14,287, స్కిల్డ్‌కు రూ.15,476, హైలీ స్కిల్డ్ కార్మికులకు రూ.23,683 చెల్లిస్తున్నారని తెలిపారు. అయితే ప్రభుత్వం ప్రకటించిన కొత్త వేతనాల్లో రూ.20 వేలుగా పేర్కొనడం వల్ల ఇప్పటికే ఎక్కువ వేతనం పొందుతున్న హైలీ స్కిల్డ్ కార్మికులకు నష్టం కలిగే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, ఒప్పంద ఉద్యోగులకు ప్రస్తుతం అమలవుతున్న వేతనాల కంటే తక్కువగా మారే పరిస్థితి తలెత్తుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. "కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్నట్లుగా" ప్రస్తుతం పొందుతున్న జీతాలకే కోత పడే అవకాశం ఉందన్నారు. కార్మిక సంఘాలు చాలా కాలంగా కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేస్తున్నాయని, అదే మేరకు శాస్త్రీయ పద్ధతిలో వేతన సవరణ చేయాలని కోరారు. ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం ప్రకటించిన వేతనాలపై పూర్తి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. డాక్టర్ ఆక్రాయిడ్ సూత్రం ఆధారంగా వేతనాలు పెంచాలని, 2021లో ప్రకటించిన జీవోలను మిగతా 68 షెడ్యూల్ ఉద్యోగ విభాగాలకు కూడా వర్తింపజేయాలని టీయూసీఐ డిమాండ్ చేస్తోందన్నారు. అలాగే ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఒప్పంద, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల పెంపుపై జీవో--60ను వెంటనే ప్రకటించాలని కోరారు. సమావేశంలో టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి చంద్రయ్య, ఆడేపు శంకర్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుమ్మడి వెంకన్న, ధర్మాజీ నరసయ్య, రాజయ్య, యాదయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## బట్టపెల్లిలో ఉపాధి హామీ పనుల పరిశీలన

కూలీలతో కలిసి భోజనం చేసిన ఎంపీడీఓ

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే 23**

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని బట్టపెల్లి గ్రామంలో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీఓ పరిశీలించారు. పనుల నిర్వహణ, కూలీల హాజరు, పని పరిస్థితులను ఆయన పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పని ప్రదేశంలోనే కూలీలతో కలిసి భోజనం చేసి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఉపాధి హామీ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని, కూలీలకు తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎరువుల విక్రయ కేంద్రాలు తనిఖీ

**( కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) మే 23**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎరువుల విక్రయ కేంద్రాలను శనివారం మండల వ్యవసాయ అధికారి ఎ రాజ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. తనిఖీల సందర్భంగా ఎరువుల నిల్వలు, అమ్మకాల రికార్డులు, స్టాక్ రిజిస్టర్, రైతులకు ఎరువుల పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే ఎరువులు విక్రయించాలని, ఎలాంటి అక్రమ నిల్వలు లేదా అధిక ధరలకు అమ్మకాలు చేయరాదని డీలర్లకు సూచించారు. అలాగే రైతులకు అవసరానికి అనుగుణంగా మాత్రమే ఎరువులు అందించాలని, ప్రతి అమ్మకాన్ని తప్పనిసరిగా రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఎరువుల దుకాణాల్లో సరైన బోర్డులు ప్రదర్శించడంతో పాటు స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులు సమయానికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని మండల వ్యవసాయ అధికారి ఎ రాజ్ కుమార్ తెలిపారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

- డ్రగ్స్‌పై విస్తృత అవగాహన కల్పించాలి
- సమన్వయంతో పనిచేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం

**గోదావరిఖని, మే 23 ,(ప్రజా తీర్పు)**



జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో డ్రగ్స్ నియంత్రణపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని, ఆరోగ్యంతో పాటు ఆలోచనా శక్తిపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల బారిన పడకుండా మంచి, చెడు అంశాలపై సరైన అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ హాస్టళ్లలో విద్యార్థుల అలవాట్లను పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ సరఫరా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచడంతో పాటు వాటి నియంత్రణకు పోలీస్, ఎక్సైజ్, విద్య, వైద్య, రెవెన్యూ, అటవీ శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మాదక ద్రవ్యాల రవాణా, సాగు, విక్రయాలు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీసీపీ రామ్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్‌కుమార్, ఏసీపీలు కృష్ణ, రమేష్, కలెక్టరేట్ పర్యవేక్షకులు కుమారస్వామి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వీడిన మంచినీళ్ల బండ హత్య ఉదంతం

- నిందితురాలు అరెస్టు, జ్యుడీషియల్ రిమాండ్ కు తరలింపు
- వివరాలు వెల్లడించిన సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాళ్

**సిద్దిపేట్ జిల్లా హుస్నాబాద్ మే 2 3 ప్రజా తీర్పు**




అక్కన్నపేట మండలంలోని మంచినీళ్ల బండ గ్రామంలో కలకలం రేపిన హత్య ఉదంతం కేసును దొంగతనం కాదు కుటుంబ కలహాల నేపథ్యంలో కనకయ్య చిన్న భార్య రాధ చేసిన హత్యగా పోలీసులు నిర్ధారించారు. దీంతో నిందితురాలని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సిద్ధిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ శనివారం వెల్లడించారు. గురువారం రాత్రి కనకయ్య పెద్ద భార్య రాజవ్వపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచి మెడలోని 3.5 తులాల బంగారు పుస్తెలతాడును ఎత్తుకెళ్లినట్లు భర్త కనకయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అక్కన్నపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టారు. దొంగతనం జరిగినట్లుగా సృష్టించిన సీన్ పై అనుమానం రావడంతో విచారణ చేపట్టిన పోలీసులకు అసలు నిజం బయటపడింది. కుటుంబ గొడవల నేపథ్యంలో కనకయ్య పెద్ద భార్య పెత్తనం ఎక్కువై ప్రతిదానికి చిన్న భార్య ను అనుమానిస్తూ తిడుతూ ఉండేది. గురువారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో కనకయ్య పెద్ద భార్య రాజవ్వ చిన్న భార్య రాధ తో గొడవ పెట్టుకుంది. దీంతో రాజవ్వ పై కోపం పెంచుకున్న రాధ తనతో పదేపదే గొడవ పెట్టుకోవడం జీర్ణించుకోలేకపోయింది. రాత్రి రాజవ్వ నిద్రిస్తున్న సమయంలో ఇంట్లో ఉన్న కర్రతో రాధ, రాజ్యలక్ష్మి తలపై తీవ్రంగా గాయపరిచి హత్య చేసింది. తను చేసిన నేరాన్ని కప్పిపుచ్చుకోవడానికి, జిల్లాలో దొంగలు పడుతున్నారనే విషయాన్ని ఆసరాగా తీసుకొని తానే మెడలోని బంగారాన్ని తీసివేసి ఒక దగ్గర భద్రపరిచి, కదలికలు లేకుండా పడి ఉన్న రాజవ్వను చూసి చనిపోయింది అనుకొని ఇంటి ముందుకు వెళ్లి పెద్ద పెద్దగా కేకలు వేస్తూ, గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసి హత్య చేసినట్లుగా తప్పుడు ప్రచారం సృష్టించింది. నిందితురాలు బోయిని రాధ ను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు సీపీ పేర్కొన్నారు.

**నకిలీ ఫిర్యాదులు ఇస్తే కఠిన చర్యల్ను రష్మీ పెరుమాళ్.**

నకిలీ ఫిర్యాదులు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ రష్మీ పెరుమాళ్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... కేవలం 24 గంటల వ్యవధిలోని ఈ కేసును క్షుణ్ణంగా దర్యాప్తు చేసి నిందితురాలిని పట్టుకున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన చైన్ స్నాచింగ్ కేసులన్నింటినీ పోలీసులు విజయవంతంగా చేదించారని పేర్కొన్నారు. సమాజంలో నేరాలను అడ్డుకోవడానికి సొంత రక్షణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలాగా ఫేక్ ( నకిలీ) కంప్లైంట్ ఇస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అన్నారు.

**ప్రజలకు, పోలీస్ కమిషనర్ సూచనల్ను**

రాత్రి వేళల్లో ప్రజలు ఇళ్ల ఆరు బయట పడుకోవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లకు తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అన్ని గ్రామాల్లోని సీసీ కెమెరాలను అమర్చుకోవాలని, భద్రత కోసం సోలార్ లైట్లు వేయించుకోవాలని, ఇంటికి కాపలాగా కుక్కలను పెంచుకుంటే మంచిదని సూచించారు.

# నాణ్యతతో బైపాస్ రోడ్డు పనులు పూర్తి చేయాలి

పెద్దపల్లి బైపాస్ పనులను పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

**(దుర్గం నగేష్ ,ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 23:**



పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ.. పెద్దకల్వల నుంచి అప్పన్నపేట వరకు 12 కిలోమీటర్ల మేర జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. ప్రస్తుతం మట్టి పోసే పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని స్పష్టం చేశారు. వేసవి తీవ్రత దృష్ట్యా పనులు నిర్వహిస్తున్న కార్మికుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్మికులకు తాగునీరు, విశ్రాంతి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పనులు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పర్యటనలో ఆర్అండ్‌బీ ఈఈ భావ్‌సింగ్, సంబంధిత శాఖల అధికారులు, కాంట్రాక్టర్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# జమాయిల్ తోటలో అగ్నిప్రమాదం మంటలు

అదుపు చేసిన సీఐ రవీందర్ అండ్ సిబ్బంది

**(పగడాల రామారావు ప్రజా తీర్పు బయ్యారం మండల ప్రతినిధి)మే 23**



బయ్యారం మండల కేంద్రం లోని కాకతీయ నగర్ లో జమాయిల్ తోటలో ఒక్కసారిగా భారీగా మంటలు ఎగసిపడ్డాయి. తోటలోని ఎండుటాకులు, చెత్తాచెదారానికి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోవడంతో మంటలు క్షణాల్లో చుట్టుపక్కల వ్యాపించాయి. దట్టమైన పొగలు కమ్ముకోవడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న గార్ల బయ్యారం సీఐ రవీందర్ తన సిబ్బందితో వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎండలపై హై అలర్ట్

దేశంలో మండుటెండలు 48 డిగ్రీలకు చేరుకొన్నాయి. ఈ నెల 28 వరకు ఎండల తీవ్రత కొనసాగుతుందనిడప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) శనివారం హై అలర్ట్ జారీ చేసింది. మరోవైపు ఒకేసారి రెండు విభిన్నమైన వాతావరణ పరిస్థితులను దేశం చూస్తున్నది. ఉత్తర భారతంలోని మైదాన ప్రాంతాలను తీవ్రమైన వడగాలులు దహించి వేస్తుండగా అనేక ఇతర ప్రాంతాలలో రుతు పవనాలకు ముందు జరిగే కార్యకలాపాలు తీవ్రమవుతున్నాయి.

# జాతీయ లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి:

జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) మే 23**



మహబూబాబాద్ జిల్లా. గార్ల. కోర్టుల్లో సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను సామంస్యపూర్వక పరిష్కారాల ద్వారా తగ్గించుకోవడానికి జూన్ 20 న నిర్వహించబోయే రెండవ జాతీయ లోక్ అదాలత్ ఒక అద్భుతమైన అవకాశమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ రఫీ పేర్కొన్నారు.

శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల కక్షిదారులకు సమయం వృధా కాకుండా ఉండటమే కాకుండా, కోర్టు ఖర్చులు కూడా ఆదా అవుతాయని తెలిపారు. రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ వివాదాలు, చెక్కు బౌన్స్ కేసులు, బ్యాంక్ రికవరీ కేసులు, మోటారు వాహన ప్రమాద బీమా కేసులు, కుటుంబ వివాదాలను ఈ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు పెండింగ్‌లో ఉన్న కేసు లోక్ అదాలత్‌లో పరిష్కారం అయితే, గతంలో చెల్లించిన కోర్టు ఫీజును తిరిగి పొందే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.ఇక్కడ వెలువడే తీర్పుకు సివిల్ కోర్టు డిక్రీ తో సమానమైన గుర్తింపు ఉంటుందని, దీనిపై మళ్ళీ అప్పీలుకు వెళ్లే అవకాశం ఉండదని, తద్వారా వివాదానికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. కోర్టుల్లో కేసుల భారాన్ని తగ్గించి, సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ లోక్ అదాలత్ ను వినియోగించుటకు కక్షిదారులు తమ సంబంధిత న్యాయవాదులను లేదా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యాలయాన్ని సంప్రదించి తమ కేసులను లోక్ అదాలత్‌లో చేర్చుకోవాలని సూచించారు.

# గిరిజన యువతకు ఉచిత ఉపాధి శిక్షణ

**ఖానాపూర్,మే 23(ప్రజా తీర్పు ప్రతినిధి):**

ఉట్నూర్ ఐటిడిఏ ఆధ్వర్యంలో ఉమ్మడి అదిలాబాద్ గిరిజన యువతకు తెలంగాణ ట్రై కార్ ద్వారా ఉచిత ఉపాధి శిక్షణ కోర్సులు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.మూడు నెలల కాలపరిమితితో టైలరింగ్, ఎంబ్రాయిడరీ, హోటల్ మేనేజ్‌మెంట్, వేర్ హౌస్,కంప్యూటర్స్ కోర్సులను ఆసిఫాబాద్, బెల్లంపల్లి శిక్షణ కేంద్రాల్లో నిర్వహించనున్నారు. అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి, యూనిఫాం, సర్టిఫికెట్‌తో పాటు ప్లేస్‌మెంట్ సదుపాయం కల్పించనున్నారు.టెన్త్ ఇంటర్, డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయిన 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు గల గిరిజన యువత మే 30లోగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

# దేశవ్యాప్తంగా ఎంపికైన 40 మందిలో అసుపాక ప్రతిభావంతుడు

జూన్ 2న ఢిల్లీలో రాష్ట్రపతితో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొననున్న అశోక్ కుమార్

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, మే 24(ప్రజా తీర్పు )**



అశ్వారావుపేట మండలం అసుపాక గ్రామానికి చెందిన డా. కునుసోతు అశోక్ కుమార్ మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ అఫ్ఫైర్స్, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక “జన జాతీయ గరిమ ఉత్సవ్”కు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూన్ 2న దేశ రాజధాని ఢిల్లీలో జరుగనున్న “బిర్సా లివ్స్ ఇన్ న్యూ భారత్ వీక్” కార్యక్రమంలో ఆయన భారత రాష్ట్రపతితో ముఖాముఖి సమావేశంలో పాల్గొననున్నారు. దేశవ్యాప్తంగా ఎంపికైన 40 మందిలో ఒకరిగా అశోక్ కుమార్ ఎంపిక కావడం విశేషంగా నిలిచింది. అశోక్ కుమార్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బోటనీ విభాగంలో పీహెచ్‌డీ పూర్తి చేసి, ట్రైబల్ అఫ్ఫైర్స్ మినిస్ట్రీ ఫెలోషిప్ ద్వారా పరిశోధన రంగంలో విశిష్ట ప్రతిభను చూపించారు. ఆయన ఎంపికపై తల్లిదండ్రులు బాలయ్య, రాములమ్మతో పాటు గ్రామ పెద్దలు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో నుండి జాతీయ స్థాయికి ఎదిగిన ఈ అవకాశం అసుపాక గ్రామానికి గర్వకారణంగా మారింది.

# సమయం దాటి.. పరిమితికి మించి

- అనుమతి పదికి... రవాణా మాత్రం 70కి
- తహసీల్దార్ కార్యాలయం ఎదుటే నల్లమట్టి అక్రమ రవాణా
- కోరటపల్లి చెరువులో యథేచ్ఛగా మట్టి దందా...
- చోద్యం చూస్తున్న అధికారులు

**రామడుగు, మే 23 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



రామడుగు మండలంలోని కొరటపల్లి గ్రామ పరిధిలో ఉన్న గోవిందరాజుల కుంట చెరువు ప్రస్తుతం నల్లమట్టి అక్రమ రవాణాకు అడ్డాగా మారిందన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. అధికారికంగా కేవలం 10 వాహనాలకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, వాస్తవంగా రోజుకు 70 నుంచి 80 వరకు లారీలు మట్టిని తరలిస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆశ్చర్యకర విషయం ఏమిటంటే... ఈ అక్రమ రవాణా ఏకంగా రామడుగు తహసీల్దార్ కార్యాలయం ముందు నుంచే నిర్భయంగా సాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇరిగేషన్ శాఖ జారీ చేసిన అనుమతి పత్రం ప్రకారం 1000 క్యూబిక్ మీటర్ల బీసీ సాయిల్ (నల్లమట్టి) తరలించేందుకు మాత్రమే అనుమతి మంజూరు చేశారు. ఆ ఉత్తర్వుల్లో స్పష్టంగా ఒక ఎక్స్కవేటర్‌తో పాటు కేవలం 10 వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్లను మాత్రమే పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే మట్టి తరలింపునకు అనుమతి ఉందని, చెరువు శిఖం భూముల నుంచి కాకుండా పట్టా భూముల నుంచే మట్టి తీసుకోవాలని నిబంధనలు విధించారు. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. అనుమతిపత్రంలో రోజుకు పరిమిత సంఖ్యలో వాహనాలు మాత్రమే తిరగాల్సి ఉండగా, తెల్లవారుజాము నుంచే భారీ ఎత్తున లారీలు క్యూ కడుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, అదే సమయంలో 70 నుంచి 80 వరకు లారీలు మట్టి రవాణా చేస్తున్నాయని, రాత్రివేళల్లో ఎక్కువగా తిరుగుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. అనుమతి పత్రంలో లేని అనేక వాహనాలు కూడా చెరువులోకి ప్రవేశించి మట్టిని తరలిస్తున్నాయని ఆరోపిస్తున్నారు. కొన్ని వాహనాలకు నంబర్ ప్లేట్లు కూడా సరిగా లేకుండా రవాణా జరుగుతుండగా, ఒక్క లారీ వద్ద కూడా అనుమతి పత్రం లేకపోవడం గమనార్హం. అదీ కాక మండల కేంద్రంలో అతివేగంతో లారీలు వెళ్లడం వల్ల దుమ్ముతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తనిఖీలు లేకుండా యథేచ్ఛగా మట్టి తరలింపు కొనసాగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయం ముందు నుంచే భారీగా మట్టి లారీలు తిరుగుతున్నా, రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. రోజంతా వరుసగా మట్టి వాహనాలు తిరుగుతున్నా ఎటువంటి తనిఖీలు లేకపోవడం, వాహనాల రికార్డులు పరిశీలించకపోవడం, అనుమతులు చెక్ చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని గ్రామస్తులు మండిపడుతున్నారు. స్థానిక రైతులు చెబుతున్న వివరాల ప్రకారం, చెరువు అడుగుభాగాన్ని లోతుగా తవ్వడం వల్ల భవిష్యత్తులో చెరువు బలహీనపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనుమతిలో గరిష్టంగా ఒక మీటరు లోతు వరకు మాత్రమే తవ్వాలని పేర్కొన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో అంతకంటే ఎక్కువగా తవ్వకాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. చెరువు భద్రత, నీటి నిల్వ సామర్థ్యంపై కూడా దీని ప్రభావం పడే అవకాశం ఉందని గ్రామ పెద్దలు పేర్కొంటున్నారు. మట్టి రవాణా విషయంలో ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీ, సీనియరేజ్ ఛార్జీలు పూర్తిస్థాయిలో చెల్లిస్తున్నారా? లేక ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనుమతి 1000 క్యూబిక్ మీటర్లకే ఉండగా, వాస్తవంగా తరలింపవుతున్న మట్టి పరిమాణం దానికి ఎన్నో రెట్లు అధికంగా ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున అక్రమ మట్టి రవాణా జరుగుతున్నా ఇరిగేషన్, రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖలు స్పందించకపోవడం వెనుక కారణాలేమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వెంటనే జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని చెరువులో జరుగుతున్న తవ్వకాలపై సమగ్ర విచారణ జరిపి, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మైనింగ్ టాస్క్‌ఫోర్స్, విజిలెన్స్ అధికారులు రంగంలోకి దిగి చెరువు వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ రవాణాలో పాల్గొంటున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని వసూలు చేయాలని కోరుతున్నారు.

# మాసాయిపేట మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ఎన్ హెచ్ 44 గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

**( వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) మే 23**



మెదక్ జిల్లా మాసాయిపేట్ మండల కేంద్రంలో అన్న జాద జాతీయ రహదారి ఎన్ హెచ్ 44 పై శనివారం సాయంత్రం 5 గంటలకు సమయంలో తూప్రాన్ నుండి చేగుంట మండలం ఉల్లి తిమ్మాయిపల్లి ఇంటికి తిరిగి వెళుతుండగా గుర్తు తెలియని వాహనం వెనుక నుండి బైకు ను ఢీకొట్టడంతో బైక్ పై ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం చేగుంట మండలం ఉల్లి తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన కుక్కునూరు రాజులు వయసు (48)తండ్రి చంద్రయ్య గా గుర్తించారు. సమాచారం అందుకున్న చేగుంట పోలీస్ వెంటనే ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020